# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 25 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 227 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:37 AM , సూర్యాస్తమయం : 06:01 PM.దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### 8న వన్‌నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లుపై సమావేశం

తొలిసారి సమావేశం కానున్న కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి): 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేశం

మిగతా1 2లో..

### ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు

సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,డిసెంబర్24(ప్రజాజ్యోతి): ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ

మిగతా 2లో..



# అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

**ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహంనుంచి కలెక్టరేట్ వరకు నిరసన**

## అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్

## అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

## ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా

మిగతా 12లో..

## నవ్ సత్యాగ్రహ బైఠక్

- బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు
- డిసెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహణ
- నవ్ సత్యాగ్రహ బైఠక్ అని నామకరణం
- మహాత్ముడు తొలిసారి బెలగావి నుంచే బాధ్యతలు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి



న్యూఢిల్లీ,డిసెంబర్24(ప్రజాజ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడించారు. డిసెంబర్ 26, 27 తేదీల్లో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు బెలగావిలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేసీ వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఇక 27వ తేదిన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యూసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని తెలిపారు. 1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారని ఈ సందర్భంగా

మిగతా 12లో..

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## ఇప్పటి వరకు 32లక్షల కుటుంబాల సర్వేపూర్తి

## మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు

### గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు.



## దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

- స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కోసం కేంద్రానికి వినతి
- భక్తులకు దర్శనం, వసతి సౌకర్యాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు
- తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఏర్పాటుకు నిర్ణయం
- అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బంది
- కంచి పీఠం పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయింపు
- ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు
- తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

**వివరాలు వెల్లడించిన టీటీడీ ఈవో శ్యామలరావు**

తిరుమల,డిసెంబర్24(ప్రజాజ్యోతి): తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య

మిగతా 2లో..



## వందేభారత్‌లో స్లీపర్ కోచ్ రన్

# విజయవంతం

### మధ్యప్రదేశ్‌లో రెండు రోజులపాటు ట్రయల్‌రన్

### స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరుపై ట్రయల్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి): ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది. ఎస్‌ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ.

మిగతా 2లో..

## వీసా లేకున్నా మలేషియా టూర్

**మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ వెల్లడి**

న్యూఢిల్లీ,డిసెంబర్24(ప్రజాజ్యోతి): భారతీయులు మరో రెండేళ్ల వరకూ వీసా లేకున్నా మలేషియాకు వెళ్లవచ్చు. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా తమ దేశంలో 30 రోజులు పర్యటించవచ్చని అక్కడి ప్రభుత్వం తెలిపింది. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్

మిగతా 12లో..

## పోలీసు విచారణకు హాజరైన

# అల్లుఅర్జున్

### తండ్రి అరవింద్‌తో కలసి హాజరు

### అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు

**మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు**



హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు

మిగతా 12లో..

## సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు వద్దు

- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- థియేటర్ ఘటనలో రాజకీయాలు మానాలి
- అల్లు అర్జున్‌కు వేధింపుల వెనుక మరో మతలబు
- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎంపి డికె అరుణ
- అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?
- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్
- అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి
- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు
- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటల పరామర్శ

2 లో

## సంధ్య థియేటర్ ఘటన

# యాదృచ్ఛికం

- ఎవరూ కావాలని ఇలాంటి ఘటనను కోరుకోరు
- పరిశ్రమకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా
- సిఎం రేవంత్‌తో కలసి అన్ని విషయాలు చర్చిస్తా
- రేవతి కుటుంబానికి అండగా నిలబడతాం
- ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు
- అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్




హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి): సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవతం÷- రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత

మిగతా 12లో..

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌రావులకు ఊరట

**మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత**

**విచారణ జనవరి 7కు వాయిదా**



హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి) :బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు

మిగతా 12లో..

## కూల్చివేతలు, అరెస్టులు తప్ప ఏంమున్నాయ్

**అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నది**
**ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో

మిగతా 12లో..

# సంపాదకీయం

## బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేడ్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేడ్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

# నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

### కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి

భోపాల్,డిసెంబర్24(ప్రజాజ్యోతి):ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరువు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ కింద పన్నా టైగర్ రిజర్వ్‌లోని కెన్ నదిపై 77 మీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోమీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు. డ్యాంలో 2,853 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రధాని మోడీ సమక్షంలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి మంత్రి త్రైపాక్షిక అవగాహన ఒప్పందం జరిగింది. మార్చి 22, 2021న సంతకాలు చేసుకున్నారు.

## ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన

మాస్కో,డిసెంబర్24(ప్రజాజ్యోతి): రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

# వందేభారత్‌లో స్లీపర్ కోచ్ రన్ విజయవంతం



మొదటిపేజీ తరువాయి..

స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హొటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది.

## దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

మొదటిపేజీ తరువాయి..

భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుమలలో వున్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని.. అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తామని టీటీడీ ఈవో తెలిపారు. మీడియా సమావేశంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు కూడా పాల్గొన్నారు.



## 8న వన్‌నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లుపై సమావేశం

మొదటిపేజీ తరువాయి..

అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

## సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు వద్దు

- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- థియేటర్ ఘటనలో రాజకీయాలు మానాలి
- అల్లు అర్జున్‌కు వేధింపుల వెనుక మరో మతలబు
- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎంపి డికె అరుణ
- అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?
- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్
- అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి
- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు
- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటల పరామర్శ




హైదరాబాద్,డిసెంబర్24(ప్రజాజ్యోతి):సంధ్య థియేటర్ ఘటనను రాజకీయం చేయడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.. సినీ రంగంలో మార్పులు చేర్పులు అవసరం అని కూనంనేని సాంబశివరావు అభిప్రాయ పడ్డారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. అనంతరం.. కుటుంబ సభ్యులను



బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరోవైపు.. బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడుతూ.. గతం కంటే కొంత బెటర్‌గా ఉన్నాడన్నారు. బాలుడు పూర్తిగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను సీపీఎం నేతలు పరామర్శించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నేతలు ఆఉ నరసింగరావు, శ్రీనివాస్ రెడ్డి కిమ్స్‌కి చేరుకుని శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. కిమ్స్ ఆస్పత్రికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వచ్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చూసి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయాచిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాళ్లను పరిశీలించారు. నేరుగా ఆయన అధికారులతో చర్చించారు. ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్‌సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట దుర్ఘటన అంశాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో సినీ పరిశ్రమపై ప్రభుత్వ వేధింపులుగా భావించాల్సి వస్తుందని భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అభిమానులుగా వెళ్లిన కుటుంబంలో తల్లి రేవతి చనిపోవడం, కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమన్నారు. సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో ఆలోచించకుండా ముగింపు పలకాలని కోరారు. ఇకపోతే అల్లు అర్జున్, ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి కక్ష సాధింపు ధోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిందని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గెట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అల్లు అర్జున్ ఇంటి మీద దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన ఇంటి మీద దాడి చేసిన వాళ్ళల్లో రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వాళ్ళే ఉన్నారని తెలిపారు. అంటే దీని వెనక ఇంకా ఏదో బలమైన కారణం ఉందని సందేహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కానీ ఇలా చిల్లర పాలిటిక్స్ చేయద్దు అంటూ ఎంపీ డీకే అరుణ హితవు పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేద్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు. కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## తొర్రెం వెంకటలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు...

**బెజ్జూర్ డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):**
మండలంలోని అందుగులగూడ గ్రామానికి చెందిన తొర్రెం పోశాలు మధునబాయి కుమార్తె



వెంకటలక్ష్మి ఇటీవలే పరమపదించారు.మంగళవారంనాడుపెద్దకర్మ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.వారి వేంట మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, మెస్రం రాజారాం, దహగామ్ పాపయ్య, సామల తిరుపతి, భిక్షపతి, ఉమ్మెర బాలకృష్ణ. అల్లూరి మోహన్, గూడ రాకేష్, కొప్పుల దిలీప్, అల్లూరి రామయ్య తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ తాండూర్ ఐబి ప్రింట్ %ు% ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**బెల్లంపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో తాండూర్ ఐబీ ప్రింట్ %ు% ఎలక్ట్రానిక్ మీడియా రిజిస్ట్రేషన్ నంబర్ 122/2024 ప్రెస్ క్లబ్ లో నూతన కమిటీ ఏకగ్రీవంగా రంగ సాగర్ ని అధ్యక్షుని గా ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా ఉపాధ్యక్షునిగా దుర్గం ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఫిరోజ్, కోశాధికారిగా శివ శంకర్, సంయుక్త కార్యదర్శిగా విజయ్ కుమార్, అధికార ప్రతినిధిగా అఖిలాండేశ్వరి, సలహాదారులు సూర్య ప్రకాష్, వెంకటేశ్ ను



అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా అధ్యక్షుడు రంగ సాగర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మళ్ళీ నన్ను ఎన్నుకున్నందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. పాత్రికేయ వృత్తి చాలా గొప్ప వృత్తి.దాన్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క పాత్రికేయుడు దాని విలువ కాపాడుకుంటూ ముందుకు పోవాలని ఆశిస్తున్న అని చెప్పడం జరిగింది. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ముందుగా పాత్రికేయులకు అందరికీ ధన్యవాదాలు. పాత్రికేయులు అంటే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## పెరియార్ రామస్వామి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్

**వాంకిడి, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి )**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని సంఘ సంస్కర్త, సామాజిక వేత్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలు తుచ తప్పకుండా



పాటించే దక్షణ భారత అంబేద్కర్ పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి జేత్వాన్ బుద్ధ విహార్ లో మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ రామస్వామి వర్తమాన సమాజానికి కూడా ఎంతో ఆదర్శ ప్రాయులనీ అన్నారు.ఆ నాడు తీవ్ర అంటరాని తనం ఉన్న సమయంలో పెరియార్ రామస్వామి తన ప్రాణాలకు తెగించి రూపు మాపడానికి పోరాటం చేయడం జరిగిందనీ అన్నారు.దుర్గం శ్యామ్ రావు గారిచే పంచ శిల్ వందన సమర్పణ చేసిన అనంతరం మౌనం పాటించడం జరిగింది.ఈ భారతీయ బౌద్ధ మహా సభ మండల అధ్యక్షులు జై రాం ఉప్రే, అంబేద్కర్ సంఘం సమాజ అధ్యక్షులు విలాస్ కోబ్రగడే ,మహాత్మా రాజేంద్రప్రసాద్, నాయకులు ,రోషన్ ఉప్రే, రా%శీ%టెంకే ప్రతాప్, జైపాల్ , ఉప్రే చింటూ, కొబ్రగడే సురేష్, దుర్గం మోనూ, వివేక్,జాడే ప్రదీప్, కొబ్రాగడే తిరుపతి,జాడే రమేష్,చినార్కర్ రమేష్,,తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పర బ్రహ్మ స్వరూపం అన్నిదానలకంటే-అన్నదానం గొప్పది

**బెల్లంపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం మంగళవారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ






అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని గుప్తాదాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 303వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య,నారాయణ,యం డి యుసుఫ్,ఇప్ప నరేష్,చెందుపట్ల లింగమూర్తి, కెశబొయిన శ్రీనివాస్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం- 2005.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ

### అధ్యక్షులు మహామ్మద్.కబీర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి వంగరి.ప్రవీణ్ నియామకం నియామక పత్రం అందించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొండా గుర్లే కమలాకర్.

**కాఘజ్ నగర్ రూరల్: ప్రజాజ్యోతి న్యూస్:**
సమాచార హక్కు రక్షణ చట్టం-2005, ఎన్జీవో సొసైటీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీని పూర్తి స్థాయిలో నియమించడం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ కబీర్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా జాడి.ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా వంగరి.ప్రవీణ్, సహాయకార్యదర్శిగా లింగయ్య, కోశాధికారిగా మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్, జిల్లా లీగల్ అడ్వైజర్ గజ్జెల్లి సంతోష్, ముఖ్యసలహాదారులుగా రాంటెంకి కృష్ణ,జిల్లా ఆర్గనైజర్ గోగర్ల రాజేష్, జిల్లా మీడియా కన్వీనర్ నామని రాజలింగు,జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం.శ్రీనివాస్, యూత్ స్టూడెంట్ కన్వీనర్, బి.కిరణ్ కుమార్ సభ్యులు గజ్జల.తిరుపతి, ఆసిఫాబాద్, సిర్పూర్(టి) నియోజకవర్గ ఇన్చార్జులుగా రవిదాస్,మాదాసు నాగేష్ లను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం. రాష్ట్ర ఉపాధ్య క్షులు కొండాగుర్ల కమలాకర్ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన ప్రతి ఒక్కరు చట్టబద్ధంగా, సొసైటీ నియమ - నిబంధనలు అనుసరిస్తూ సహ చట్టం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహ చట్టంపై గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పారదర్శకత,




జవాబుదారీతనం కొరకే సహ చట్టం ఉందన్నారు. సహ చట్టం అమలు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని తెలిపారు.

## క్రిస్మస్ ఈవ్ సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**
క్రిస్మస్ ఈవ్ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదిన స్మరణలో బెల్లంపల్లి పట్టణంలోని కెమికల్ ఏరియాలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మానవాళికి శాంతిని బోధించిన జీసస్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ ట్రస్టు సర్వ మతాల సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ.. మానవత్వాన్ని పెంపొందించ







ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**సర్వ మతాల సారం సేవే**

ప్రపంచంలోని అన్ని మతాల సారం సేవా మార్గంలో ప్రయాణించడమేనని.. ప్రేమ తత్వాన్ని పంచడమేనని బాయిజమ్మ సాయి దంలో, సేవా తత్వాన్ని పంచడంలో ముందుంటుందని వివరించారు.

**అన్నదాన సేవలో భాగస్వామ్యం కండి**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ సేవకులు ఓడ్డారి హరిబాబు రాజకుమారి, ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలతో... విజ్ఞానం

**బోథ్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండలంలోని దన్నూర్ బి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం సోమవారం గుడిహత్నూర్ మండలంలోని చింతగూడ గ్రామం వద్ద ఉన్న గులాబ్ సింగ్ ఫిల్మ్ సిటీకి విజ్ఞాన విహార ముఖ్యంగా నందనవనంలో పిల్లలు నృత్యాలతో ఉర్రూతలూగిపోయరని తెలిపారు. అలాగే విద్యార్థులు ప్రతి రోజు తరగతి గదికే పరిమితం కాకుండా అప్పుడప్పుడు ఇలా విహార యాత్రల దర్శనం ఎంతగానో బాగుంటుందని తెలిపారు. అంతేకాకుండా స్వచ్ఛమైన గాలి లబించడం,





యాత్ర లో భాగంగా సందర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తెలుపుతూ విహారయాత్రల వల్ల విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అక్కడి పార్కులోని ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతి సౌందర్యాలను తిలకిస్తూ చూడచక్కని అటవీప్రాంతం లోని జలపాతాలు, సరస్సులో బోటింగ్,జారుడు బల్లలు, రకరకాల అందమైన ప్రదేశాలను ఆస్వాదించినట్టు పేర్కొన్నారు.



ఒత్తిడి తగ్గడం, మానసిక ఉల్లాసం స్నేహితులతో బృందం పెరగడంతో పాటు ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. మానసిక,శారీరక ఆరోగ్యంమెరుగుపడడమే కాకుండా ఎలాంటి జబ్బులు రాకుండా ఇలాంటి వాతావరణం దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాథోడ్ సవిత,యాల్ల స్వప్న,మాడ ప్రశాంత్ కుమార్,బోనగిరి సారిక పాఠశాల చైర్మన్ శిల్పాంజలి ,వాజిద్, గంగమ్మ, గుండమ్మ తదితరులున్నారు.

## సీఆర్టీ ల సమ్మెకు దివ్య శ్రీ ఫౌండేషన్ మద్దతు

**నార్నూర్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి )**
వారం పది రోజులుగా ఉట్నూర్ ఐటిడిఎ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న సీఆర్టీ లకు మద్దతుగా సమ్మెలో ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . సీఆర్టీ ల సమ్మెకు దివ్య శ్రీ ఫౌండేషన్ మద్దతు దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సి ఆర్ టి లకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,వారికీ ప్రతి నెల ఒకటో తేదీన వేతన%శీ%( జీతం)ఇవ్వాలని, మహిళా సి ఆర్ టి లకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, తదితర 9 డిమాండ్లతో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ ముందు నిరాహార దీక్ష చేస్తున్న సి ఆర్ టి లకు మద్దతు ఇస్తూ, దీక్షా శిబిరాన్ని వెళ్లి, ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెళ్లి సంఘీభావం తెలపడం జరిగింది.న్యాయమైన డిమాండ్లను తీర్చాలని దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ కోరారు



## ఎన్ హెచ్ ఆర్ సి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా రహిల్ ఖాన్

### నియామక ఉత్తర్వులు అందిం చిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):**
జాతీయ మానవ హక్కుల క మిటీ (ఎన్ హెచ్ఆర్ సి) నేష నల్ చైర్మన్ ఎం స్వప్న ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా అ ధ్యక్షులుగా నార్నూర్ కు చెంది న రహిల్ ఖాన్ ను నియమి స్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామ క ఉత్తర్వులు అందించారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి అక్ర మాలకు తావులేని సమాజం కోసం ఒక బలమైన లీగల్ ప్రొ సీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో, ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉండేందుకు పేద ప్రజల స మస్యల పరిష్కారమే ధ్యేయం గా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ఆర్ సి) కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర, జాతీయ కమిటీల ఆదేశాల మేరకు చేయాలని వారికి సూ చించారు. నీతి నిజాయితీ తో కూడిన నాయకత్వాన్ని అలవ ర్చుకోవాలని కోరారు.ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ జిల్లాఅధ్య క్షులుగా నియామకమైన రహీ ల్ ఖాన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినం దుకు రాష్ట్ర నా యకత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండల కమిటీలను ఏ ర్పాటు చేసి సంస్థను బలోపే తం చేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమవంతు నిర్విరామ కృషి చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం ర ఘునాథ్, రాష్ట్ర ఈసీ సభ్యులు పూసాల కృష్ణ, జంగిల్ సాగర్, సిరిసిల్ల రాజన్న జిల్లా అధ్యక్షు లు అనిల్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూర్ల వంశీ, కొమ రం భీం ఆసిఫాబాద్ జిల్లా అ ధ్యక్షులు వెంకట్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి బలుసు వినోద్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడి యా కో కన్వీనర్ కోడిపాక రవి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యద ర్శి కొత్త కమలాకర్, భూపాల పల్లి జిల్లా ప్రచార కార్యదర్శి ముక్తేశ్వర్ తదితరులు పాల్గొ న్నారు.



## తాండూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిసిపి

**బెల్లంపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):**
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తాండూర్ పోలీస్ స్టేషన్ను మంచిర్యాల డీసీపీ ఏ.



భాస్కర్ , బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని అభినందించింది బెల్లంపల్లి శాసనసభ్యులు

**బెల్లంపల్లి,డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):**
ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తాండూర్ మండల అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన పట్టెం విష్ణుకళ్యాణ్ ని



అభినంధించి సన్మానించిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, తాండూర్ మండల అధ్యక్షులు ఈసా,తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్ న్యాతారి స్వామి బండి ప్రభాకర్ దావ రమేష్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ గౌస్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి అరుణ్ ఎగిడి సంతోష్ రవితేజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**బెల్లంపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**
బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూరు మండలం రేపల్లెవాడ ఎంఆర్పీఎస్ గ్రామ కమిటీని ఎంఆర్పీఎస్ మండల ఇన్చార్జి ఆయిల్ల గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు-జిల్లపల్లి శంకర్, ఉపాధ్యక్షులు ఏల్పుల అశోక్, ప్రధాన కార్యదర్శి రేగుల



మల్లేష్, కార్యదర్శి ముంద్రంగిఅశోక్, గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి బాపును ఎన్నుకున్నట్లు గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వేయి గొంతుకలు లక్ష డప్పులతో ఎమ్మార్పీ సభకు మాదిగ ఉపకులాలు తరలిరావాలి పిలుపునిచ్చారు. అలాగే వర్గీకరణ వ్యతిరేకులు ఎన్ని సభలు పెట్టిన నీ తాతలు ముత్తాతలు దిగివచ్చిన వర్గీకరణ ఆగదని అన్నారు. కార్యక్రమంలో బీమిని మండల ఇంచార్జి కాసిపేట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి )**
వినియోగదారుల హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను



ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వినియోగదారునికి హక్కులు, చట్టాలు, న్యాయపరమైన వివరాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వినియోగదారుడు కొన్న ప్రతి వస్తువుకు రశీదును పొందడం తప్పనిసరి అని అన్నారు. వస్తువుకు క్వాలిటీ తో పాటు క్వాంటిటీ కూడా ముఖ్యమేనన్నారు. ప్రజలు వస్తు సేవలను పొందునప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, వస్తు సేవల నాణ్యత లోపాలపై ప్రశ్నించే తత్వం అలవరుచుకోవాలని తెలిపారు. వ్యాపారస్తులంతా వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, వ్యాపారస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి తప్పించాలి

### దేవుళ్లతో సమానంగా అంబేద్కర్ ను ప్రజలు పూజిస్తున్నారు : మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

### అల్లు అర్జున్ విషయంలో సీఎం రేవంత్ కే అందరూ మద్దతు పలుకుతున్నారు

### కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైన మఖ్తల్ జాతర బ్రహ్మోత్సవాలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్షణం క్యాబినెట్ నుంచి అమిత్ షాను తప్పించాలని, లేకపోతే మఖ్తల్ నుంచే పెద్ద ఎత్తున నిరసన బాట పడతామని హెచ్చరించారు. దేవుళ్లతో సమానంగా అంబేద్కర్ ను ప్రజలు పూజిస్తారని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే బీసీ,ఎస్సీ ,ఎస్టీలు, అగ్రవర్ణాల పేదలు సంక్షేమ ఫలాలను పొందుతున్నారని అన్నారు. తనలాంటి సామాన్య వ్యక్తి సైతం ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నాడంటే అందుకు కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని,ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిలబడడానికి కూడా కారణం రాజ్యాంగమేనని అన్నారు. రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు సైతం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రమాణస్వీకారం చేశారని గుర్తు చేశారు. ఏఐసీసీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అమిత్ షాను బర్తరఫ్ చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని అన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను



ఇచ్చిందని, అటువంటి రాజ్యాంగాన్ని కించపరిస్తే కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. సినీ స్టార్ అల్లు అర్జున్ థియేటర్ ఘటన విషయంలో సైతం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాల నిలిచారని, సామాన్యుడి కుటుంబం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ మద్దతు పలికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. థియేటర్ ఘటన సమయంలో పోలీసులు చెప్పినా సరైన సమయంలో హీరో వెళ్లక పోవడంతో తొక్కిసలాట జరిగి ఒక మహిళ చనిపోవడంతో పాటు చిన్నారి బాలుడు ఇంకా కోమాలోనే ఉన్నారని అన్నారు. కేవలం ఒక్కరోజు జైల్లో ఉండి వచ్చిన అల్లు అర్జున్ కు యావత్ సినీ పరిశ్రమ తరలివచ్చి సంఘీభావం తెలిపారని, అయితే ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబాని పరామర్శించేందుకు ఎవరూ రాలేదని గుర్తు చేశారు. చట్టం అందరికీ సమానమేనని, సామాన్యుల పక్షాన నిలిచి సినీ పరిశ్రమను సైతం లెక్కచేయకుండా ఎదురు నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి పనితనాన్ని చూసి అందరూ జేజేలు పలుకుతున్నారని, పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సినిమా హీరోలు కేవలం తెరపైనే కాకుండా నిజజీవితంలో సైతం మంచి పనులు చేసి ప్రజల పక్షాన నిలవాలని హితవు పలికారు. అనంతరం మఖ్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతమయ్యాయని, ప్రతి ఒక్కరూ కురుమూర్తి, మన్యంకొండ జాతర తరహాలో అద్భుతంగా జరిగాయని ప్రజలు చర్చించుకున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. జాతర ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు తోడ్పడిన ప్రతి ఒక్కరికి చేతులు జోడించి నమస్కారాలు తెలిపారు. వచ్చే ఏడాది మఖ్తల్ జాతర ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకుందామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రకాంత్ గౌడ్, ఎ. రవికుమార్ ,కోళ్ల వెంకటేష్, కున్ని నాగేందర్ , కావలి ఆంజనేయులు, రాయికోడ్ ఆనంద్, వల్లంపల్లి లక్ష్మణ్, శంషుద్దీన్, కావలి తాయప్ప, నూరుద్దీన్, పంచలింగాల నగేష్, బోయ నరసింహ, సాదిక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్ , బ్యాగర్ సురేష్, శేఖర్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థుల ఆందోళన

**గద్వాల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ గురుకుల బాలుర ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్



కళాశాల విద్యార్థులు కాలినడకన జిల్లా కలెక్టర్ కార్యలయం వద్దకు బయలుదేరారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు.హాస్టల్లో బోజనం సరిగా లేదని, ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్తే టార్గెట్ చేసి కొడుతున్నాడని ఆరోపించారు.విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులపై అకారణంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని అన్నారు.పిల్లలను సస్పెండ్ చేసి,గురుకుల సీట్లను అమ్ముకుని,కొత్తవారికి సీట్లు ఇస్తున్నాడని అన్నారు. ప్రిన్సిపల్ ను సస్పెండ్ ఛేయాలని కోరారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్

**గద్వాల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలాక్షేత్రం శ్రీ



స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఆలయ ఈఓ సత్యాచంద్రారెడ్డి,అర్చకులు మధుసూదనా చారి,రవి, దిరేంద్రదాసులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించి,తీర్థ ప్రసాదములు అందజేశారు.

## దగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే

**డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ మనీ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇంటింటి సర్వే లో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఇంటింటి సర్వే చేయడం జరుగుతుంది. నిరుపేదల కల నెరవేరబోతుందని గ్రామ ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారు . అలాగే మాకు వస్తుందో లేదో అని అసంతృప్తితో ఉన్నారని ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లబ్ది పొందే విధంగా



ఉంటే మంచిగుండని కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ ఇంటింటి సర్వేతో ఇందిరమ్మ ఇల్లు మాకు వస్తుందో లేదో తెలియదు అని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామ సెక్రెటరీ ని సర్వే ఎలా జరుగుతుంది అని రిపోర్టర్ ప్రశ్నించగా సర్వర్ ప్రాబ్లం చాలా తీవ్రస్థాయిలో ఉందని ఒక రోజులో 8 నుండి 10 మాత్రమే చేయగలుగుతున్నామని అన్నారు నిజమైన లబ్ధిదారులను గుర్తించి పై అధికారులకు సర్వే సమాచారం అందిస్తానని అన్నారు. సర్వే సమాచారం లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు మహేష్ గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండ్ల దేవన్ననాయుడు

**వనపర్తి, డిసెంబరు 24 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డా" చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్న నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం కొరకు 2002 నుండి ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలకపాత్ర వహించి ఎన్నో కష్ట కష్టాలకు ఓర్చుకొని ఉద్యమంలో



పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిందనీ ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు.
తన నియమకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్,రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

- రూ 46. 48 కోట్లు మంజూరు
- జిల్లావ్యాప్తంగా తీరనున్న విద్యుత్ కష్టాలు
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి, డిసెంబరు 24 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి ఉన్న విద్యుత్ సమస్యలు తొలగనున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత శాఖ మంత్రివర్యులకు, ఉన్నత స్థాయి అధికారులకు సమర్పించుకున్న విన్నపాల ఫలితంగా నేడు 46.48 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయనీ ఆయన ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాల మార్పునకు, కొత్త స్తంభాల ఏర్పాటుకు, విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, ఉప కేంద్రాల ఏర్పాటు, 33 కెవి లైన్ ఏర్పాటు,11 కెవి లైన్ లో షిఫ్టింగ్ తోపాటు అనేక సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి నివేదికలు సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన సంబంధిత శాఖ మంత్రివర్యులు నిధులు మంజూరు చేస్తూ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లా పరిధిలో పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి



నియోజకవర్గంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి వనపర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ ను అవహేళన చేసిన అమిత్ షా ని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ ర్యాలీ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:**
అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పిలుపుమేరకు జోగులంబ గద్వాల్ జిల్లాలో మంగళవారం రోజున నిరసన ర్యాలీగా



అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టర్ ఆఫీస్ కార్యాలయంవరకు భారీ ర్యాలీతో వెళ్లడం జరిగింది.కలెక్టర్ కి.వినతి పత్రం అందించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.మాజీ జెడ్పీ చైర్మన్ సరిత బి.ఎస్ కేశవ్ గద్వాల మున్సిపల్ ఛైర్మెన్ టిపిసిసి ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ వారు మాట్లాడుతూ..భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని పార్లమెంటులో అంబేద్కర్ ని అవహేళన చేసి మాట్లాడినటువంటి హెూం శాఖ మంత్రి అమిత్ షాను బర్తాఫ్ చేయాలని అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం వల్లనే అమిత్ షా ఒక పదవిలో ఉన్నాడు అనే విషయాన్ని మరచినట్టు ఉన్నాడు అలాంటి వ్యక్తి పార్టీలో ఉండడం చాలా సిగ్గుచేటుగా ఉందని మరియు అలాంటి వ్యక్తి పార్లమెంటులో అడుగుపెట్టడానికి కూడా వీలు లేకుండా చేయాలని



మరియు రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి పార్లమెంటులో ఉండడం మరి చిగుచేటని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలుమరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంస్థ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

### బీచుపల్లి హాస్టల్ నుండి విద్యార్థులు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:**
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల నుండి గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులు 17 కిలోమీటర్లు పాదయాత్రను మంగళవారం చేపట్టడం జరిగింది.విద్యార్థులు పాదయాత్ర విషయంపై రిపోర్టర్లు వివరణ కోరగా విద్యార్థులు తెలిపినటువంటి విషయాలలో మా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాపరంగా ఉన్న సీట్లనుఅమ్ముకుంటూ విద్యార్థుల పట్ల అకారణంగా కొడుతూ,దూషిస్తున్నాడనితీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు చేస్తున్నాడని,ఐదవ తరగతి,ఆరో తరగతి పిల్లలను రాత్రిపూట భయంకరంగా కొడుతుంటాడని,బాత్రూమ్స్ సరిగా లేవని,పిల్లలు బాత్రూమ్స్ బయటికి వెళ్లిపోతే మీరు ఎందుకు బయటికి పోయారు అని అకారణంగాకొడుతుంటాడు.మెనూ కూడా సరిగా పెట్టడం లేదు.ప్రభుత్వం కాస్మోటిక్ చార్జెస్ పెంచితే,మాకు మాత్రం





పాత కాస్మోటిక్ ప్రకారంగా ఇస్తున్నట్లు తెలిపారు.మరియు పిల్లలను కొట్టడమే కాకుండా నోటికి వచ్చినట్టు పిల్లలను బూతులు తిట్టడం జరుగుతుంది.మమ్మలనే కొట్టి మళ్ళీ మమ్ములనే భయపడిస్తూ టి.సి.ఇచ్చి పంపడంజరుగుతుందని డబ్బులకు కక్కుతి పడి,ఏ క్లాస్ లో అయితే పిల్లలకు టి.సి.ఇచ్చి పంపించినాడో ఆపిల్లల ప్లేస్ లో ఇతరులతో డబ్బులు తీసుకొని జాయిన్ చేసుకోవడం జరుగుతుంది.ప్రిన్సిపాల్ స్టిట్టు అనడమే కానీ,స్టడీ సరిగా లేదు,ఏమి సౌకర్యాలు లేవు.కలెక్టర్ గత పది రోజుల క్రితం మీహాస్టల్లోనే బసచేశాడు.అప్పుడు మీరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళలేదా అని విలేకర్లుప్రశ్నించగా,మేము ఆరోజు చెప్పాలని ప్రయత్నించగా మాప్రిన్సిపాల్ మమ్ములను భయపెట్టినందుకు సమస్యలను చెప్పలేకపోయాము ఏవైనా సమస్యలు చెప్తే చిన్న చిన్నవి చెప్పండి ఇంకా వేరే సమస్యలు ఏమి చెప్పొద్దండి అని మమ్మల్ని భయపెట్టడం జరిగింది.అందుకు మేము భయపడి చెప్పలేకపోయాము.ప్రిన్సిపాల్ పిల్లల విషయంలో ఏదో ఒకటి తప్పు దొరికించుకొని ఇష్టం వచ్చినట్టు కొట్టడం జరుగుతుంది.ఆ దెబ్బలు కొట్టడమే కాకుండా ఇష్టం వచ్చినట్టుగా బూతులు తిడుతుంటాడు.ఈ ప్రిన్సిపాల్ ఎక్కడ విధులలో ఉన్నా అక్కడ విద్యార్థుల పట్ల ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తించడంతో రెండు మూడు సార్లు సస్పెండ్ కూడా అయ్యాడు ఇప్పుడు మళ్లీ మాదగ్గర కూడా అలాగనే మా పట్ల అసభ్యకరమైనటువంటి మాటలు మాట్లాడుతూ,మమ్ములను ఇష్టమొచ్చినట్టు కొడుతూ ఉండడంతో అందుకు మేము పాదయాత్రగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేసేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని విద్యార్థులు తమగోడు విలేకరుల ముందు చెప్పుకున్నారు.

## జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా పెరికె బాబు పియర్స్ నియామకం

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 24**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెరికే. బాబు పీరియర్స్ ను నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమిస్తూ రాష్ట్ర న్యాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.న్యాయవాది పెరికె. బాబు పీరియర్స్ గత 35 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ గతంలో ఫ్రీ లీడర్ ఎయిడ్స్ కౌన్సిల్ గా, లోక్ అదాలత్ సభ్యుడిగా, వరుసగా మూడు పర్యాయాలు న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా సేవలు అందించారు.తన పైన విశ్వాసం ఉంచి ఈ అవకాశం కల్పించి తనకు



సహకరించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,శాసన సభ్యులు డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా న్యాయవాదులకు బాబు పియర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెరికె. బాబు పియర్స్ నియామకం సందర్భంగా నాగర్ కర్నూల్, కొల్లాపూర్,అచ్చంపేట్,కల్వకుర్తి బార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## మద్దిలేటి స్తూపం దగ్గర ఆకుల భూమయ్యకు నివాళి

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 24:**
గద్వాల్ జిల్లా కేంద్రంలో మాదిలేట్టి స్తూపం దగ్గర ఆకుల భూమయ్యకు నీవాళి అర్పించిన అనంతరం ప్రజా ఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ..ఆకుల భూమయ్య బీఈడీ చదివే సమయంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఉత్తర తెలంగాణ కార్యదర్శిగా పని చేశాడు. ఆయన1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో.భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తపాలాపూర్ జంట హత్యలు జగిత్యాల జైత్రయాత్రలో కీలకంగా పని చేశాడు. భూమయ్య ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్ ను స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఏపీటీఎఫ్ జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి ఆ సంఘానికి 1992 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశాడు.విప్లవ భావజాలం కలిగిన ఆయనను మావోయిస్టు పార్టీ అప్పటి పీపుల్స్వార్ సానుభూతిపరులుగా గుర్తించడంతో ఆయన రహస్యంగా మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్నారనే కారణంతో భూమయ్యను అరెస్టు చేశారు.ఆకుల భూమయ్య పై పోలీసుల నిఘా కొనసాగించడంతో ఏపీటీఎఫ్ లో ఏర్పడ్డ విభేదాల కారణంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ డీటీఎఫ్ ను స్థాపించి అధ్యక్షుడిగా పని



చేశాడు. ఆయన తెలంగాణ ప్రజల ప్రాంతీయసమస్యలతోపాటు ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేశాడు.తెలంగాణ ప్రాంతంలో విద్యా మహాసభల పేరిట సదస్సులు నిర్వహిస్తూ ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై 1994 నుంచి తీవ్ర నిర్బంధం మధ్య ఉపాధ్యాయ విద్యార్థి సమస్యలపై ఉద్యమించాడు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా 2001లో తెలంగాణ జనసభను స్థాపించి దానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశాడు.తెలంగాణ జనసభను పోలీసులు పీపుల్స్వార్ పార్టీ లీగల్ సంఘంగా భావించి ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారు.ఆయన జైల్లో ఉంటూ కూడా తెలంగాణ వాదాన్ని వినిపించి తెలంగాణ ఉద్యమానికి అంకితమయ్యాడు. జనసభపై పోలీసు నిర్బంధం పెరగడంతో గద్దర్ సారథ్యంలో ఏర్పడ్డ తెలంగాణ ప్రజాఫ్రంట్కు అధ్యక్షుడిగా ఉంటూ వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు మద్దతు పలికాడు.ఆకుల భూమయ్య 25 డిసెంబర్ 2013న బషీర్బాగ్ లో జరిగిన ప్రజాస్వామిక తెలంగాణపుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటికి చేరుకునే సమయంలో రాత్రి హైదరాబాద్ నల్లకుంట విద్యానగర్ దగ్గర రాజ్యం చే చంపబడ్డాడు అని మాట్లడడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ర సంకర ప్రభాకర్.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ జక్కుల వెంకటన్న.తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్. తెలంగాణ రైతంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సత్య రెడ్డి.తెలంగాణ రైతాంగ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి. నాగరాజు.టీవీవీ మాజీ నాయకులు మధు. సామాజిక కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అభివృద్ధి సాధించగలం

*** మిద్దెపాక రవీందర్ మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు**



**వర్ధన్నపేట డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి )** రాష్ట్రంలో అతిపెద్ద ఏకైక కులంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా అన్నిట్లో వెనుకబడి ఉన్నామని ఐక్యంగా అందరు కలిసి ఉంటేనే మాదిగ జాతి అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించగలమని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హోటల్ శ్రీనివాస కాన్ఫరెన్స్ హాల్లో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ , గౌరవ సలహాదారు డాక్టర్ జిలకర శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన అందులో ప్రధాన భాగస్వామ్యం మాదిగ సామాజిక వర్గం ఉంటుందన్నారు. కానీ మాదిగ జాతిని అభివృద్ధి చేయడంలో వెనుకబడ్డారన్నారు. సుమారు 70 లక్షల జనాభా కలిగిన అతిపెద్ద కులమైనప్పటికీ ఐక్యత లేని కారణంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక ,విద్య, ఉపాధి రంగాలలో ఎంతో వెనుకబడిపోయిందన్నారు. రాష్ట్రంలో నేటికీ నిలువ నీడ లేక ఉండేందుకు ఇల్లు లేక గుంట భూమిలేని నిరుపేద అయినటువంటి కుటుంబాలు ఏ గ్రామంలో ఏ జిల్లాలో చూసిన మాదిగ సామాజిక వర్గం వారే అత్యంత పేదరికంలో ఉన్నారని మనం ప్రభుత్వాల ద్వారా మన జాతి అభివృద్ధి చెందాలంటే ఏ పార్టీలో ఉన్న ఏ సంఘంలో పనిచేసిన సామాజికంగా ఆర్థికంగా మాదిగ మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందాలంటే ఐక్యంగా కలిసికట్టుగా ముందుకు పోవాలన్నారు.ఏబిసిడి వర్గీకరణ జరగకుండా అడ్డుపడితే ఊరుకునేది లేదని గ్రామస్థాయి నుండి పోరాటాలను ఉద్రుతం చేస్తామన్నారు. వేలకోట్ల రూపాయల ఆస్తులు కులాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించిన వారు నేడు మంత్రి పదవుల కోసం జాతి పేరుతో అన్నదమ్ముల వలే కలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం ఈ జిల్లా నుండే మొదలు పెట్టారన్నారు. మరి ఇప్పటివరకు మాల సామాజిక వర్గం కోసం స్వచ్ఛందంగా వారు ఏమి అభివృద్ధి చేశారు ఆ కులాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగానికి విరుద్ధంగా కొంతమంది ముఠాగా ఏర్పడి దేశంలోనే అత్యున్నత మైనటువంటి న్యాయస్థానం ఇచ్చినటువంటి తీర్పును ధిక్కరించి బాబాసాహెబ్ పేరు చెప్పుతూ ఆయన రాసిన రాజ్యాంగాన్ని అవమానిస్తూ మాదిగలకు అన్యాయం చేయాలని చూడడం సరైనది కాదని ఇప్పటికైనా ఏబిసిడి వర్గీకరణ కు అడ్డుపడకుండా బుద్ధి తెచ్చుకుని వెళ్లాలని వారు హెచ్చరించారు. వర్గీకరణకు ఇలాగే అడ్డుపడితే మాదిగ మాదిగ ఉపకులాల అందరిని ఐక్యం చేసి పార్టీలకు సంఘాలకు అతీతంగా పోరాటాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.జిల్లా కమిటీని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి కిరణ్, ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల అనిల్, ఉపాధ్యక్షులు ఎర్ర ఎల్లయ్య, దాసరపు రామచందర్, కార్యదర్శి బోయినపల్లి చంద్రయ్య, ప్రచార కార్యదర్శి బత్తుల సమ్మయ్య కార్యవర్గ సభ్యులుగా గురుకుంట్ల మధుకర్, కొలిపాక కొండయ్య, గౌరవ సలహాదారుగా వేల్పుల రత్నం, జిల్లా ఇన్చార్జి రామ్ రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జన్ను రాములు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ములుగు మైసయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఇమ్మడి దయాకర్, ఎంఐఎఫ్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీనివాస్, అంబేద్కర్ కట్కూరి రాజేందర్, మాస్ రాష్ట్ర కార్యదర్శి గాదె సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి ఎల్లయ్య, ధర్మారపు శ్రీనివాస్, టేకుల శ్రవణ్, శనిగరం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**తొర్రూరు, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)** తొర్రూ రు పట్టణం లోని సిద్ధార్థ హై స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండంట్ ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ మన దేశం లో అన్ని మతాలు ఉంటాయని సమైక్యతను చాటుతూ క్రిస్మస్ కు ప్రతిబింబమైన క్రైస్తవ సోదరుల పవిత్రమైన పండుగ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు.పాఠశాల ఆవరణలో క్రిస్మస్ ట్రీని ప్రకాశించే నక్షత్రాన్ని కలర్ ఫుల్ గా కృత్తిమంగా తయారు చేసి ప్రదర్శించగా వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులంతా కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు పౌష్టికాహారంలో భాగమైన బాదం క్రిస్మస్ ఎండుద్రాక్ష లాంటి వస్తువులు పదార్థాలతో తయారుచేసిన కేకును కట్ చేసి క్రిస్మస్ పండుగ కేక్ యొక్క ప్రత్యేకతను చాటమన్నారు.పాఠశాల కు చెందిన ఒక విద్యార్థి శాంటో క్రాజా గా గ్రీన్ వేషధారణలో వచ్చి పిల్లలకు చాక్లెట్స్ స్వీట్స్ బహుమతులుగా ఇవ్వడం ఎంతో అలరించింది. విద్యార్థులు కొందరు శాంతా మాస్కులతో కనువిందు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి: మాడిశెట్టి కృష్ణమూర్తి




**బచ్చన్నపేట డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):** విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొన్న సమస్య ల పరిష్కారానికి తెలంగాణ యుటిఎఫ్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాడిశెట్టి కృష్ణమూర్తి అన్నారు. ఆరవ రాష్ట్ర మహాసభల గోడవపత్రిక లను మంగళవారం జెడ్ పి ఎస్ ఎస్ బచ్చన్నపేట లో ఉపాధ్యాయులు విడుదల చే శారు. ఈనెల 28 29 30 తేదీల్లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొట్టె కనకయ్య, బాల్న శ్రీనివాస్, సద్గుణ చారి, సిహెచ్ శ్రీనివాస్, కోన రాజమౌళి, గోలి రమేషు, కిరణ్, జ్యోతి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఉపాధ్యాయుల విస్తృత ప్రచారం



**టేకుమట్ల,డిసెంబర్24 ప్రజాజ్యోతిన్యూస్** కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా ఆంగ్లమాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు మొగుళ్ళపల్లి మండలంలోనికొరికిశాలలోనిమోడల్ స్కూల్లో6 తరగతి ప్రవేశాలకుదరఖాస్తుచేసుకోవాలనిప్రిన్సిపల్ తాళ్లపల్లిరాకేష్అన్నారు. రాఘవరెడ్డిపేట, టేకుమట్ల, అంకుశాపూర్, సుబ్బక్కపల్లి, సోమనపల్లి, ఆసిరెడ్డిపల్లిలో ఉపాధ్యాయులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. 6వతరగతిలో100సీట్లు7,8,9,10వ తరగతులలో మిగిలి ఉన్న సీట్లభర్తీకి దరఖాస్తు చేసుకోవాలని, మరియు ఈ సదవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలనిఉపాధ్యాయులుసూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులుగోపు కొమురెల్లి,యారాదేవేందర్,అందెకుమార్,అజయ్ (పిఈటి), మార్కకిరణ్, పొతుగంటి మహేష్,గౌడరాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

***బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో బిఎస్పీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ములుగు బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడారు.భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని ఇటీవల పార్లమెంట్ సమావేశాలలో పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రిగా ఉన్న అమిత్ షా వ్యంగ్యంగా అంబేద్కర్ పేరుని ఉచ్చరిస్తూ, అవమానపరుస్తూ మాట్లాడినందుకు దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి,తన హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ ప్రకారం మంత్రిగా ఉండి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను ఇలా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు.అమిత్ షా తన పదవికి రాజీనామా చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడుతామని అన్నారు.తదనంతరం బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు ములుగు బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కలెక్టరేట్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మైస సతీష్, పసులాది ముకేష్,జిల్లా ఉపాధ్యక్షుడు కలువల నరేష్,అసెంబ్లీ అధ్యక్షుడు కోగిల అజయ్ కుమార్, బహుజన కళాకారుడు పొరిక శ్యామల నాయక్, బహుజన నాయకులు జన్ను శ్రీకాంత్,సంగి శివ, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు శ్రీధర్, మండల నాయకులు ఈశ్వర్,రమేష్, సాయి,అరవింద్,వైష్ణవ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యంతో ఆవేదన చెందుతున్న రైతులు



**కొత్తగూడ డిసెంబర్24( ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లాలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి సకాలంలో తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం సరికాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కొత్తగూడ మండలంలోని గుండం తిమ్మాపురం లో అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కంగాల పాపయ్య అధ్యక్షతన నేడు జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో ధాన్యాన్ని తరలించడానికి సంచుల కొరత తీవ్రంగా ఉందని చాలావరకు ధాన్యం కల్లలా లోనే ఉంది లారీలు సరిగా రావడం లేదని సుదూర ప్రాంతాలకు తరలించాల్సి రావటం రైతులకు తీవ్ర ఆవేదనను కలిగిస్తుందని అన్నారు. వర్షపు చిరుజల్లులు దట్టమైన మేఘాలతో కల్లాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులు తుఫాన్ ప్రభావంతో కలవరపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మూలంగా సంచుల కొరత లో జాప్యం చాలా ఉందని అన్నారు.మరోవైపు తిరిగి నాట్లు వేయటం కోసం ధాన్యం పోక రైతులు పడరాని పాట్లు పడుతున్న రని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద శాశ్వత నిర్మాణాలు చేపట్టి గోడౌన్స్ నిర్మించాలి రైతు పంటకు నిలువకు వర్షాల నుండి తుఫానుల నుండి కాపాడుకునేందుకు నిర్మాణాలు చేపట్టాలని చేస్తున్న డిమాండ్ ను ప్రభుత్వం పెడచెవున పెడుతుందని విమర్శించారు. నిన్న,నేడు మారిన తుఫాన్ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యాన్ని తరలించాలని లేదంటే బాధిత రైతాంగంతో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అఖిలభారత సమైక్య రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వారి సమస్యల పట్ల సానుకూలంగా ఉండాలని రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేందుకు దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో సంచుల కొరత ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం ని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఈక బిక్షం ముద్రబోయిన కొమ్మలు, మండల ఆకుతోట రామ్మూర్తి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఈరెల్లి మల్లేష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అమిత్ షానుమంత్రి పదవి నుండి తొలగించి బిజేపి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రెటరీపుల్లమల్లయ్య**



**టేకుమట్లడిసెంబర్24ప్రజాజ్యోతిన్యూస్:** అణగారినవర్గాల అభ్యున్నతికికోసం కృషిచేసినభారత రాజ్యాంగరచయిత ప్రపంచమేధావిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంట్లోఅవహేళన చేస్తుమాట్లాడినకేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షానుమంత్రి పదవినితొలగించిభారతీయజనతాపార్టీ సభ్యత్వాన్నిరద్దుచేయాలనితెలంగాణ రాష్ట్రఅంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రెటరీపు ల్లమల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారంరోజున జయశంకర్ జిల్లాటేకుమట్ల మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడుఅరకొండ రాజయ్యఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తావద్ద నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏవై ఎస్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రెటరీపుల్లమల్లయ్య, టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎలుకటిరాజయ్య,ఏవై ఎస్ జిల్లాసాంస్కృతిక కార్యదర్శిజన్నేయుగేందర్ హాజరైవారుమాట్లాడుతూబడుగుబలహీన వర్గాలఆశాజ్యోతి భారతరత్నబాబా సాహెబ్ అంబేద్కర్ రచించినరాజ్యాంగం ప్రకారంహోంశాఖమంత్రి పదవిలో ఉండి సిగ్గులేకుండా ప్రపంచ మేధావి అయినఅంబేద్కర్ ను అవహేళనచేస్తూమాట్లాడడంసిగ్గుచేటన్నారు.అంబేద్కర్ ని అంబేద్కర్ అంబేద్కర్ అనిఎన్ని సార్లుస్మరించు కుంటారు ఆపేరుకు బదులుఏదోఒక హిందూదేవుళ్ళను స్మరిస్తేమీకు7జన్మల స్వర్గప్రాప్తికలుతుందనిహేళనగామాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక మేధాశక్తిఅనిఅన్నారు.భారతరత్నబాబా సాహెబ్అంబేద్కర్ ని అవహేళనచేసిమాట్లాడినఅమిత్ షా ఖబడ్దార్ మాటలను వెనక్కితీసుకోవాలి అంబేద్కర్ భారతదేశంలో ఆ మహనీయుని రాజ్యాంగం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన నునాటి నుంచి నేటివ రకుకొనసాగిస్తున్నాయి. ఆయనఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలనుకొనసాగిస్తున్నామన్నారు.ప్రపంచమేధావిని అవమానించిన కేంద్రహోంశాఖమంత్రి అమిత్ షానుమంత్రి పదవినుంచితొలగించి భారతీయజనతాపార్టీ సభ్యత్వాన్నిరద్దు చేసేవరకుదశలవారీగా ఆందోళనకార్యక్రమాలు చేపడతామనిహెచ్చరించారు.

ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘంమండలనాయకులుకొండ్రసారయ్య, మచ్చసరోత్తం, శాస్త్రాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మిషాధీ ముబారక్ పథకాలు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**



**రాయపర్తి,డిసెంబర్ 24, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలంలోని రైతు వేదికలో మంగళ వారం జరిగిన కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45లక్షల ,05వేల,220 రూ లను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు ముద్ర బోయిన వెంకన్న, జిల్లా నాయకులు ఉల్లెంగల యాదగిరి పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్, లబ్ధిదారులు, గ్రామస్.

## హ్యాపీ సేవా ఫౌండేషన్ దాతృత్వం

**కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** గుండెపోటుతో తండ్రి మృతి చెంది దీర్ఘకాలిక వ్యాధులతో ఇద్దరు కూతుళ్లు బాధపడుతుండగా విషయం తెలుసుకున్న హ్యాపీ సేవా ఫౌండేషన్ దాతృత్వం చాటింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన హోంగార్డు గులాం గౌస్ పాషా ఇటీవల గుండెపోటుతో మరణించగా, వారి ఇద్దరి కూతుళ్లు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతు నెలకు సుమారు 20వేల రూపాయలు ఆస్పత్రులకు ఖర్చు అవుతున్నాయి. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి పిల్లల అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు కుటుంబానికి భారంగా మారాయి. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.డి. ఆసిఫ్ హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ టి. క్రాంతి కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన క్రాంతికుమార్ వారి హ్యాపీ సేవా ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయల నగదు అందించారు. అలాగే ప్రతి నెల ఆరోగ్య నిమిత్తం సహాయం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్‌కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.





## వలస కార్మికులను ఆదుకోవాలి

**- వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న**

**మరిపెడ,డిసెంబర్24(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పలు రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వలస కార్మిక సంఘం (సిఐటియు అనుబంధ యూనియన్) రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై వారు సర్వే చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కరోనా కాలంలో అనేకమంది కార్మికులు అనారోగ్యానికి గురై అవస్థలు పడినట్లు తెలిపారు. యాంత్రికరణ పద్ధతులు వచ్చిన తర్వాత భవన నిర్మాణ రంగంలో రోజురోజుకు పని దినాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల్ని ఆదుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న వారిని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు.వలస కార్మికులు గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడి కార్మిక రంగంలో భవన నిర్మాణ రంగంలో శ్రమను ధారపోస్తుండగా ప్రభుత్వాలు వారికి తగిన గుర్తింపును కల్పించడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు వలస కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులతో పాటు, ఆదుకోవాలని కోరారు. అనేక ఏళ్ల నుండి ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మార్బుల్స్ యూనియన్ నాయకులు పటాన్ పాషా,బిరాంబాబు,బానోతు కాంతమ్మ,బానోతు సునీత,రమాదేవి ధరావతు లలిత బాలాజీ బానోతు చిట్టిబాబు,జె రామచంద్ర,విజయ, తదితరులు ఉన్నారు.

## ఇల్లందలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం



**వర్ధన్నపేట డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ) :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కృషి చేస్తున్నారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధులతో చేపట్టిన అంతర్గత రహదారి నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వర్ధన్నపేట తహసీల్దార్ ఇల్లంద గ్రామ ప్రత్యేకాధికారి విజయ్ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ లతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదు లక్షల పైగా ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెను సైతం అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు అక్బర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,ఇల్లంద,కొత్తపల్లి,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,తాళ్లపెల్లి యాదగిరి, మహేందర్, రాజరాజేశ్వర దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, సీనియర్ నాయకుకు గుంటి కుమారస్వామి,సాయిలు,తాటికాయల రాములు, ఎద్దు రాజేంద్రప్రసాద్,సుంకరి లక్ష్మీనారాయణ, బ్రహ్మాచారి, బొమ్మెర స్వామి,జనార్ధన్,బండ కుమార స్వామి,సీసీ గోలి కొమురయ్య,మండల అధ్యక్షురాలు ఎడ్ల అరుణ,పద్మ,ఆకుల స్రవంతి,కత్తి స్రవంతి,స్వప్న,రమ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**బైబిల్ లో ఏసుక్రీస్తు చెప్పిన సందేశం ప్రతీ మనిషి పాటిస్తే ప్రపంచంలో వివాదాలు, యుద్ధాలే ఉండవు**

**తప్పులకు క్షమాపణలు కోరడం, బాధితులకు అండగా నిలవడమే క్రిస్మస్ చెప్పే సందేశం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించు అంటూ బైబిల్ లో ఏసుక్రీస్తు చెప్పిన సందేశం ప్రతీ మనిషి పాటిస్తే ప్రపంచంలో వివాదాలు, యుద్ధాలే ఉండవని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. తప్పులకు క్షమాపణలు కోరడం, బాధితులకు అండగా నిలవడమే క్రిస్మస్ చెప్పే సందేశమని మంత్రి తెలిపారు. ప్రపంచానికి ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం వంటి అద్భుతమైన జీవన మార్గాలను అందించిన జీసస్ స్ఫూర్తిని కొనసాగించేందుకు మనమంతా ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. ఆ ఏసుక్రీస్తు దయతో తెలంగాణలో ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ప్రార్థించారు.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం

### తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

## డాక్టర్ పట్ట అందుకున్న భువనగిరి పట్టణానికి చెందిన జువేరియా ఫాతిమా.

### అభినందించిన భువనగిరి పట్టణ ప్రముఖులు

**భువనగిరి,డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**









భువనగిరి పట్టణానికి చెందిన జువేరియాఫాతిమాఅనే విద్యార్థిని ఐదేళ్లపాటు వైద్య విద్యను అభ్యసించి,తాను చదివిన చదువులో అత్యంత ప్రతిభ కనబరిచి డాక్టర్ పట్టాను అందుకుంది. ఈ మేరకు మంగళవారం వైద్య విద్యార్థిని జువేరియా ఫాతిమా తాను వైద్య విద్యనభ్యసించిన సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాల డైరెక్టర్ చేతుల,మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. సామాన్య మధ్య తరగతికి చెందిన జువెరియా ఫాతిమా ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు భువనగిరి పట్టణం లోనే పూర్తి చేసింది. అనంతరం సొంతంగా కష్టపడి చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరచడంతో సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాలలో బిహెచ్ఎంఎస్ కోర్సులో చేరింది. 5 సంవత్సరాల వైద్య విద్య పూర్తయిన అనంతరం ఒక సంవత్సరం పాటు హైదరాబాద్ లోని పలు ప్రభుత్వ,ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని కళాశాల డైరెక్టర్ తోపాటు ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జువేరియా ఫాతిమా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిరుపేద రోగులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక పోతున్నారనే విషయాన్ని గమనించి దృఢ నిశ్చయంతో ఇంటర్ పూర్తయిన వెంటనే ఆలోచించి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన లక్ష్యంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు. త్వరలో భువనగిరి పట్టణంలో నూతన ఆస్పత్రిని ప్రారంభించి నిరుపేద రోగులకు వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,అహ్మద్ జమాల్ షరీఫ్,ఫారోఖి మైనారిటీ జర్నలిస్టు ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, అహ్మద్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియాక్,అహ్మద్,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీలతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు,డాక్టర్ పట్టా అందుకున్న జువెరియా ఫాతిమాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చాణిక్య పాఠశాలలో సెమీ క్రిస్మస్

**కోదాడ టౌన్ ,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఉన్న చాణిక్య పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏసుక్రీస్తు అందరివాడు అన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే ఏసుక్రీస్తు కృషి చేశాడు అని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్వేపై మరోసారి అవగాహన కల్పించాలి

### దరఖాస్తు చేసుకోనివారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

### చందంపేట మండలంలో కలెక్టర్ పర్యటన .. దరఖాస్తుదారులతో ముఖాముఖి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**





ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై గ్రామాలలో ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందంపెట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ చందంపేట మండలం గాగిల్లాపూర్ లో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా చందంపెట్ మండలంలో నెట్ వర్క్ సమస్య వల్ల సర్వే ఆలస్యం అవుతున్నదని సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఇంటిని సర్వే చేసేందుకు ఎంత టైం పడుతుందని జిల్లా కలెక్టర్ అడిగగా నెట్ వర్క్ బాగుంటే 8 నిమిషాలు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ సర్వేపై అవగాహన ఉందా? దేనికోసం సర్వే చేస్తున్నారో తర్వాత తెలుసా? అని అడిగారు. గ్రామంలో 621 అప్లికేషన్ల కు గాను ఇప్పటివరకు 138 దరఖాస్తులు సర్వే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శేఖర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చాలామంది గ్రామాలలో లేకపోవడం, నెట్ వర్క్ సమస్యల వల్ల సర్వే ఆలస్యం అవుతుంది అని తెలుపగా, మరోసారి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ముందే టామ్ టామ్ చేయాలని చెప్పారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రజాపాలన లో దరఖాస్తు ఇచ్చి ఉన్నప్పటికీ అప్లోడ్ కాకుంటే మరోసారి ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజా పాలన మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించాలని, అలా దరఖాస్తు చేసుకున్న కొత్త వారందరికీ ఒక నిర్ధారిత తేదీని ఇచ్చి వారి దరఖాస్తులను సైతం పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసుకోలేదని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డులు, అలాగే ఉచిత విద్యుత్ వంటి వాటికీ కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుయ్యా పుల్లమ్మ అనే దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించడమే కాకుండా, ఆమెతో ముఖాముఖి మాట్లాడారు. సర్వే ఎందుకు చేస్తున్నారో తెలుసా? అని బుయ్య పుల్లమని అడగగా ఇండ్ల కోసం అని బదులు ఇచ్చారు. నీకు ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టుకుంటావని ప్రశ్నించగా? స్థలం ఉందని కొత్త స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని పుల్లమ్మ బదులిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ హాంఖ్య తండా లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఇప్పటివరకు గ్రామంలో 83 దరఖాస్తులు సర్వే చేశామని, మంగళవారం ఉదయం నుండి 8 ఇండ్లు చేసామని, సర్వర్ సమస్య వల్ల ఉదయం నుండి కేవలం ఎనిమిది మాత్రమే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కేతావత్ పార్వతి నారాయణ దరఖాస్తు దారు ఇంటికి వెళ్లి అక్కడ ఆమెకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో అప్లికేషన్ లో అప్లోడ్ చేయించారు. తాండ మొత్తం 291 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు 95 పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరించారు. కొత్త స్థలాలకు సంబంధించి ఎలాంటి ధృవపత్రాలు లేని వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలం మూర్పు నూతల గ్రామంలో సర్వేను తనిఖీ చేయగా ఈ గ్రామంలో 384 దరఖాస్తుల గాను, ఇప్పటివరకు 143 దరఖాస్తులను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. చాలామంది హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లినందున ఆలస్యం అవుతున్నదని, వారందరికీ సమాచారం ఇచ్చామని ఎంపీడీవో లక్ష్మి జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ ను తమ దగ్గర ఉంచుకోవాలని, సర్వే గడువు ముగిసిన తర్వాత తిరిగి అలాంటివారికి సర్వే చేయడం జరగదని స్పష్టం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. చందం పెట మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైన్స్ సహాయ సంచారకులు జాకబ్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చందంపేట ఎంపీడీవో లక్ష్మి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు నిరంతర కృషి

### ప్రెస్ క్లబ్ స్థలంతో పాటు భవన నిర్మాణానికి కృషి

### శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడమే ధ్యేయంగా తన వంతుగా నిరంతర కృషి చేస్తానని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ ఆధ్వర్యంలో కార్యవర్గం తో కలిసి మండల ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను సావధానంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం సహకారం అందించాలని కోరామన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సల్వాది జానయ్య, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, బొజ్జ జానీ భాయ్, జిన్నే శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోగుల రమేష్, పెద్దగొని మధు, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, రవిశంకర్, అల్లి మల్లికార్జున్, నరేందర్, నీలకంఠం మధు, చంద్రశేఖర్, నవీన్, జిల్లా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## గాంధీజీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### మతసామరస్యానికి ప్రతీక మన భారతదేశం

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు...

**నాంపల్లి,డిసెంబర్,24(ప్రజా జ్యోతి):**



మతసామరస్యానికి ప్రతీక మన భారతదేశమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతా క్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని, ఇక్కడ అన్ని మతాల ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో కలిసి మెలిసి ఉంటారని, అందుకనే ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని మరియు భారతీయులను గౌరవిస్తారని అన్నారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. దేవుని స్మరిస్తూ, ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదరభావం పెంపొందుతుందన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని మానవాళి అనుసరించాలని, ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ, దానగుణం, సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ తాత వేషధారణలో వున్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేమ కాంతులు

- నల్గొండకు క్రిస్మస్ శోభ
- లోక రక్షకుడి రాక కోసం ఊరు వాడ ముస్తాబు
- వెలుగులు విరజిమ్ముతున్న చర్చిలు
- ప్రారంభమైన ప్రత్యేకమైన ప్రార్థనలు
- క్రీస్తు సందేశాలను స్మరించుకుంటూ పులకిస్తున్న క్రైస్తవులు






**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**

**విద్యుత్ కాంతులీనుతున్న మరియరాని కీథెడ్రల్ దేవాలయం, క్యూ ఎస్ ఎస్ తెలుగు బాప్టిస్ట్ చర్చి...**

**ఏసుక్రీస్తు జననాన్ని ప్రపంచానికి సూచిస్తూ నక్షత్ర కాంతులు విరజిమ్మాయి. అతని రాకను స్వాగతిస్తూ ప్రార్థన మందిరాలు వెలుగుపూలతో ముస్తాబయ్యాయి. సకల మానవాళికి ప్రేమ, త్యాగం, శాంతి, సోదర సమానత్వాన్ని ప్రబోధించిన ప్రభువు ఏసు క్రీస్తు అతని మానవ రూపంలో భువిపై అవతరించిన పవిత్రమైన రోజు క్రిస్మస్. బుధవారం క్రిస్మస్ పండగ నేపథ్యంలో వేడుకలకు నల్లగొండ జిల్లా సిద్ధమైంది. చర్చిలు, ఇళ్లు, క్రిస్టమస్ ట్రీలు, శాంతాక్లాజ్, స్టార్ తదితర అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. విద్యుద్దీపకాంతులతో కళకళ లాడుతున్నాయి. నక్షత్రాల ఆకృతిలో రంగు రంగుల బైట్లతో అలంకరణలు, బహుమతులతో ఒక ఆర్షణీయంగా వేలాడే క్రిస్మస్ చెట్లు, జంగిల్ బెల్స్ అంటూ లయబద్ధంగా కెరోల్ పాటలు.. సంతోషా లను మోసుకొల్పే శాంతాక్లాజ్ ఐలా ఎటు చూసిన ఉల్లాసభరితమైన వాతావరణం కనిపిస్తోంది.**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మరియరాని కీథెడ్రల్ దేవాలయం, క్లాక్ టవర్ సెంటర్ లో ఉన్న క్యూ ఎస్ ఎస్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, వాటితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు చర్చిలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. జిల్లావ్యాప్తంగా శతాబ్దాల చరిత్ర కల్గిగిన ఎన్నో చర్చిలు కళ్లు మిరుమిట్లు గొలిపేలా విద్యుత్ అలంకరణలతో జిగేల్ మంటున్నాయి. మరోవైపు క్రిస్మస్, షాపింగ్ తో మార్కెట్లు కిటకిటలాడాయి. వస్త్ర, బంగారం, గిఫ్ట్, క్రిస్మస్ సామగ్రి విక్రయించే షాపులు రద్దీగా దర్శనమిచ్చాయి. క్రిస్మస్ రోజున క్రైస్తవులు కేకులను కట్ చేస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బేగరి యజమానులు ముందు నుంచే ఆర్డర్లు స్వీకరించారు.



### • ప్రత్యేక ప్రార్థనలు...

నల్లగొండలోని ప్రధాన చర్చిలలో మంగళవారం అర్ధరాత్రి నుంచి క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. పలువురు ఇళ్లల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు క్రీస్తు పుట్టుకను తెలియపరిచే రీతిలో పశువుల పాకలు, వివిధ ఘట్టాలను అనేక చర్చిలో ఏర్పాటు చేశారు. నేడు క్రిస్మస్ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

### • కార్యక్రమాలకు హాజరుకానున్న మంత్రి...

క్రిస్మస్ పండుగ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నారు. క్రిస్మస్ పండుగకు సంబంధించి మంత్రితోపాటు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్







ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 24 : ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేశారు. పర్యవేక్షణ అధికారిణి ఎక్కడ ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, సమ్మెలో పాల్గొంటున్నారని డ్యూటీ టీచర్ తెలిపారు. బాధ్యత కలిగిన వారు అందుబాటులో ఉంటూ పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సరుకులను స్టీల్ డబ్బాలలో నిల్వ ఉంచి, తప్పనిసరిగా వాటికి మూతలు బిగించాలని, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు. విజయ కంపెనీ వంటనూనె, విజయ డైరీ పాలను వినియోగించాలని సూచించారు.నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ



నాగిరెడ్డిపేట్, డిసెంబర్24(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయం దగ్గర బుధవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించున్నట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమనికి మండలంలోని ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సేవాసమితి సభ్యులు,అయ్యప్ప స్వాములు కోరారు.

## బీజేపీ బూత్ కమిటీల నియామకం



నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని రామాలయంలో మండలంలోని ఆయా గ్రామాల్లో గల 32 పోలింగ్ బూత్ లకు సంబంధించి బూత్ కమిటీలను మంగళవారం రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామకపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్రి బాపు రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,బీజేపీ మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్ మండల నాయకులు కిషన్ దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో జరిగే మహాసభను జయప్రదం చేయండి..



మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జగిత్యాలలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ కోరారు. కోరుట్ల పట్టణంలోని పురపాలక సంఘంలోని పారిశుద్ధ కార్మికుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని గత కొన్ని ఏళ్లుగా పోరాటాలు చేసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉండి నిరంతరం పనిచేసే మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వ పరంగా వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు చర్చించుటకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అలాగే జగిత్యాల జిల్లా మహాసభ ఈనెల 27న జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు మెట్టుపల్లి, కోరుట్ల జగిత్యాలతో పాటు రాయి కాల్, ధర్మాపురి పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారి యొక్క సభ్యత్వాన్ని పునర్దించుకోవాలని ఈ మహాసభ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి ఎన్.ఎం రాధా ఏఐటిసి నాయకులు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది అధ్యక్షులుగా చిట్యాల నవీన్ ప్రధాన కార్యదర్శిగా రాగుట్ల సాయికుమార్, కోశాధికారిగా ఎర్ర రాజకుమార్, కార్యదర్శి చిట్యాల, రాజనర్సయ్య, మోతే చంద్రప్రకాష్ కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుగుణ, భారతి, కనుకవ్వ గంగారం, అశోక్, సాయినాథ్ తెడ్డు సాయిలు, తదితరులను ఎన్నుకున్నారు.

## కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న కరాటే మాస్టర్ నవీన్

మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి : రానున్న జనవరి నెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరగనున్న 50 వ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా మరియు టోర్నమెంట్ 2025 జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్, రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షకు ఇటివలే హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో సంస్థాన్ బండాలింగాపుర్ గ్రామానికి చెందిన యటకర్ల నవీన్ ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా కార్యక్రమానికి జపాన్ దేశం నుండి విచ్చేయనున్న నలుగురు మాస్టర్ల సమక్షంలో నిర్వహించనున్నారు. వివిధ దేశాల నుండి కరాటే క్రీడాకారులు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, టోర్నమెంట్ పోటీలకు హాజరుకానున్నారు.బ్లాక్ బెల్ట్ పరీక్షా నిర్వహణ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవణ్ కళ్యాణ్, పాల్గొన్నారు.



# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ



* సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ధన్ పాల్.

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్ నగరంలోని 7వ డివిజన్ చంద్ర నగర్ లో , 17వ డివిజన్ గౌతమ్ నగర్ లో , 35వ డివిజన్ హమాల్వాడీ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా *అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతు& కిరణ్ గారితో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జనరల్ ఫండ్ ధ్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు తగిన నిధులు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి గారికి, ముఖ్యమంత్రి రేవంత్ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు..నగర అభివృద్ధికి 100 కోట్లు ప్రతేక నిధులు విడుదల చేయాలనీ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,గెలిచి ఏడాది గడుస్తున్న ఎమ్మెల్యేగా తనకు రావలిసిన సొంత నిధులు కూడా రాలేదని అన్నారు వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 7 వ డివిజన్ సుక్క మధు గారు, 17 వ మాయావర్ సవిత గారు,35 వ డివిజన్ ఎర్రం సుధీర్ గారు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),డిసెంబర్24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సర్వే యాప్ ద్వారా అర్హులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని మీసంపల్లి గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు యాప్ ద్వారా సర్వే చేయాలన్నారు.నిరు పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. లబ్దిదారుల వివరాలు ఆప్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇండ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు.ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు.సర్వేకు దరఖాస్తు చేసుకున్న వారు సర్వేకు సహకరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని,అవసరమైన భూమి పత్రాలు,ఆహార భద్రత కార్డు,ఇంటి యజమానురాల ఫోటో సేకరించాలని,తద్వారా యాప్ లో పొందుపరచాలని తెలిపారు.అదే విధంగా సర్వే అధికారులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో జాగ్రత్తలు పాటించాలని,ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయాలనీ ఏదైన అనుమానం వస్తే ఉన్నతాధికారులకు సంప్రదించాలని తెలిపారు.ఆయన వెంట ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్,ఎంపీఓ ప్రకాష్ ఉన్నారు.

# క్రీస్తు పుట్టుక నిరీక్షణ ఫలం..!!

* ఏసు అంటే రక్షకుడు.ఆయన జననం రక్షణోదయం.
* ఆ మహనీయుడి పుట్టుక ఒక సంచలనం.ప్రభువు రాకతో విశ్వాసుల ఎదురుచూపులు ఫలించాయి.
* క్రీస్తు ఉదయించిన క్రిస్మస్ సందర్భంగా ప్రభువును ప్రస్తుతించుకుందాం.



ధర్మపురి (డిసెంబర్ 24)ప్రజా జ్యోతి: దేవుడు ఐదు రోజులపాటు ఈ అందమైన విశ్వాన్ని సృష్టించాడని బైబిలు చెబుతున్నది. ఆరో రోజు ఈ విశ్వం అనుభవానికి మహా మేధా సంపన్నుడిగా మానవుడిని సృష్టించాడు. వారిని, వాటన్నిటినీ చూసి ఆనందించమన్నాడు. ఆ తోట మధ్య ఉన్న చెట్టు ఫలాలు మాత్రం తాకొద్దనీ, తినొద్దని హవ్వా, ఆదాములను హెచ్చరించాడు దేవుడు. మంచి చెడ్డల వృక్షమొకటి ఉంచినాను ఈ తోట లోపల. ముట్టవలదు ఈ ఫలము మీరలు గట్టి యాజ్ఞ ఇదే! (రక్షణోదయం) అని ఆజ్ఞాపించాడు. సాతాను సర్పం. హవ్వా, ఆదాముల మధ్యలో ప్రవేశించింది. దేవుడు తినొద్దన్న ఫలాన్ని హవ్వ చేతికి అందించింది. దేవుడి ఆదేశాన్ని మీరారు. మోయలేని మాయ ఇద్దరినీ ఆవహించింది. ఆజ్ఞ మీరిన హవ్వా, ఆదాములు దేవుడి ముఖం చూడలేక దుఃఖ క్రాంతులైపోయారు. తమను రక్షించమని వేడుకున్నారు. పూర్వభాగ్యం కలుగజేయమని కోరుకున్నారు.సాతాను ప్రభావానికి లోనైన హవ్వా, ఆదాములను దేవుడు మన్నించాడు. సర్పానికి (సాతానుకు) ఘాటైన హెచ్చరికలు చేశాడు.నీకునూ (సర్ప సాతానుకు), స్త్రీ (మరియ) సంతానమునకు వైరము కలుగజేసెదను (ఆది:3:15) అన్నాడు. ఈ మానవ సంతానానికి దేవుడి రక్షణ కావాలని సూచించారు ప్రవక్తలు. ప్రభువు తానే ఒక సూచన మీకు చూపును.కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును(యెషయా 7:14 )అని ప్రవచించాడు యెషయా ప్రవక్త. ప్రవక్త మీకా బెత్లెహేం గురించి,దాని భాగ్యం గురించి చెప్పినప్పుడే క్రీస్తు రాక గురించి సూచన జరిగింది. ఆయన వచ్చి మానవాళికి మహా మార్గంగా నిలుస్తాడన్న సూచన జరిగింది.ఇలా సాక్షాత్తూ యెహోవా దేవుడు సూచన చేశాక, ఇర్మియా లాంటి ప్రవక్తలు, మోషే లాంటి విమోచకులు, క్రీస్తుకు ముందు రాజైన దావీదు మహారాజు, భక్తులూ ఎంతో కాలం క్రీస్తు రాకకోసం ఎదురుచూశారు.ఆ నిరీక్షణ ఫలితమే క్రిస్మస్ పర్వం.బెత్లెహేంలో దైవ కుమారుడైన క్రీస్తు ఉదయించాడు. ఒక పశువుల పాకలో కన్యక గర్భం నుంచి జన్మించాడు.పచ్చిక పొలాల్లో తమ పశువులకు కాపలా కాస్తున్న కాపర్లకు దూతలు వచ్చి శుభవార్త చెప్పారు.ఎవరూ నమ్మలేదు.ఆ వెంటనే నీలి నింగిలో ఒక పెద్ద చుక్క పొడిచింది. దానికో పెద్ద తోక.ఈ తోక చుక్క ఉదయించడానికీ,మహాత్ముల జననానికీ చాలా సంబంధాలు ఉన్నాయని దూతలు చెబితే కాపర్లు విన్నారు.అందుకే బెత్లెహేంలో ఏదో జరుగుతుందని హుటాహుటిన వెళ్లారు. మరియ చేతి పొత్తిళ్లలోని శిశువును దర్శించారు. బాల యేసు కాంతి చూసి అర్ధరాత్రి సూర్యుడు పొడిచాడా అని ఆశ్చర్యపోయారు.తమ పేద ఊరిలో ఇదో వింతైన సంఘటన అని ఎగిరి గంతులేశారు.ఇంతటి మహనీయుడు ఈపశువులు మేసే కొట్టంలో పుట్టడం ఏమిటా? అని బాధపడ్డారు. కానీ, యోసేపు, మరియలు పుణ్య దంపతులు.వీరు నజరేతు నివాసులు.జనాభా లెక్కలు రాయించుకోడానికి తమతమ పూర్వీకుల ప్రదేశాలకు వెళ్లాలి.ఈ నేపథ్యంలో వీరిద్దరూ తమ పూర్వుల భూమియైన బెత్లెహేం పురానికి వచ్చారు. బెత్లెహేం, నజరేతు మధ్య దూరం 90 కిలోమీటర్లు. నిండు గర్భిణి మరియ. ఒక్క సత్రం కూడా ఖాళీ లేదు. మనసున్న మనిషి కనిపించలేదు. ఆ రాత్రి విషమ పరీక్ష.చేసేది లేక, ఆ దగ్గరలోని పశువుల పాకలోనికి వెళ్లారు. అక్కడే కన్య మరియ ప్రభువుకు జన్మ ఇచ్చింది. ఆ చీకటి రాత్రి కాస్త పట్టపగలల్లే మారిపోయింది. పుట్టగానే వెలుగులు పంచిన ప్రభువు.. ఈ శకానికి కర్త అని విశ్వాసుల నమ్మకం. ఆయన జీవితం ఆదర్శమయం.ఆయన మాటలు సదా స్మరణీయం. క్రీస్తు మార్గం సదా ఆచరణీయం.

## అరిగెల రాజశేఖర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన యువకులు



మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి: ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ జర్నలిస్టు అరిగెల రాజశేఖర్ జన్మదిన సంధర్బంగా గద్దల భరత్, పొట్ట కార్తికేయ లు మెట్ పల్లిలోని రాధాన్య బ్లడ్ బ్యాంక్ లో రక్త దానం చేశారు. అనంతర స్నేహితులు ఆసుపత్రిలో అరటి పండ్ల పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా పలువురు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అవుట్ల లక్మన్ కంభ సురేష్, సొమిడి శివ, విశ్వ, బడే పవన్, , గద్దల భరత్, తదితరుల ఉన్నారు.

**అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి ని మర్యాద పూర్వకముగా కలిసిన తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి**



ధర్మపురి (డిసెంబర్ 24)ప్రజా జ్యోతి: డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాదులో అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి అయిన శివ కృష్ణ కుటుంబ సమేతంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించడం జరిగింది. తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి ని మర్యాద పూర్వకముగా కలిసి స్థానిక దైవం లక్ష్మీ నరసింహ స్వామి వారి యొక్క చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.

## ధర్మపురి కోర్టు లో ఈ-సేవ కేంద్రం ప్రారంభం



ధర్మపురి (డిసెంబర్ 24)ప్రజా జ్యోతి: ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం లో ఈ - సేవ కేంద్రాన్ని చీఫ్ జస్టిస్ అఫ్ తెలంగాణ అలోక్ ఆరాధే వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాం ప్రసాద్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రౌత్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్,బంధేలా రమేష్,మామిడాల శ్రీకాంత్, అప్పుల నిరంజన్,ఇమ్మడి శ్రీనివాస్,దుమ్మేనా శ్రీనివాస్, బత్తిని ఇంద్రకరణ్,మసర్తి భాస్కర్,గూడ జితేందర్ రెడ్డి,ఒరగంటి చంద్రశేఖర్,సుంకే రాజు, నరేందుల సురేందర్, కరకురి సురేందర్ గార్లు పాల్గొన్నారు.

**జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): మంగళవారం రోజున జగిత్యాల్ పట్టణంలో మినీ స్టేడియం మరియు గ్రౌండ్ ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ ను ఆర్డీవో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టేడియంలో కావాల్సిన మరమ్మత్తులను చేయించాలని సూచించారు.అలాగే స్విమ్మింగ్ పూల్ వాటర్ ని టెండరింగ్ ద్వారా శుభ్రపరచాలని అలాగే ఆవరణలో పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో, మధు సుధను, మున్సిపల్ కమిషనర్, చిరంజీవి,ఎమ్మార్వో, జిల్లా స్పోర్ట్స్ యూత్ అధికారి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఏడుపాయల అభివృద్ధికి ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పండి

* నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభిస్తారు.....?
* సీఎంను ప్రశ్నించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్




**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్రం మెదక్ పట్టణానికి వస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చి ఎన్నో హామీలను ఇచ్చి మరిచిన విషయం గుర్తు చేస్తూ బిజెపి మెదక్ జిల్లా పక్షాన 6 ప్రశ్నలు వేస్తూ ఉన్నాం వీటికి సమాధానం చెప్పాల్సిన టువంటి అవసరం ఉంది గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సందర్భంగా విచ్చేస్తున్నప్పుడు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కావచ్చు వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు ఆ సందర్భంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు నల్లబెలూన్ల తో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసినటువంటి మీరు అభివృద్ధి నిరోధకులు మీరు మెదక్ అభివృద్ధి గురించి ఎలాంటి నిధులను ఇస్తున్నారు ముందుగా చెప్పాలని డిమాండ్ చేశారు . చర్చి అభివృద్ధికి 29 కోట్ల నిధులను మేము స్వాగతిస్తా ఉన్నాం గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుపాయల వనదుర్గా మాత అభివృద్ధికి 100 కోట్లు జీవో ఎంఎస్ నెంబర్ 378 /2023 వ సంవత్సరము ద్వారా ఇచ్చినటువంటి జీవోను కంటిన్యూ చేస్తారా పున పరిశీలిస్తారా కొత్త జీవో తీసుకొస్తారా ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మెదక్ రామ్ దాస్ చౌరస్తాలో అదేవిధంగా నర్సాపూర్ బహిరంగ సభలో ఇచ్చినటువంటి నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని త్వరలో నే ప్రారంభంచేస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు.మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చిన తర్వాత మీరు మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడానికి రావాల్సిందిగా కోరుతున్నాము. మెదక్ లో మూతపడిన పీజీ కళాశాల మహిళా కళాశాల ఎప్పుడు తెరుస్తారని అడుగుతున్నాం, అవుసుల పల్లి నుంచి రాజు పల్లి వరకు బైపాస్ రోడ్డు ఎప్పుడు ప్రారంభం చేస్తారని ప్రశ్నించారు.మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన ఫారెస్ట్ కార్యాలయాలు ఎప్పుడు మెదక్ తీసుకొస్తారన్నారు.రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఒక టేబుల్ నాలుగు కుర్చీలకే పరిమితమా ఫ్యాకల్టీ లేని డిగ్రీ కళాశాల రామాయంపేటలో ఉంది ఫ్యాకల్టీని ఎప్పుడు నియమిస్తారు. అదేవిధంగా హాస్పటల్ లో డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారు. రామాయంపేట సబ్ కోర్టును ఎప్పుడు ప్రారంభిస్తారో తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నటువంటి ప్రతిపాదనలలో మెదక్ జిల్లాను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు . మెదక్ నుంచి బీదర్ మెదక్ నుంచి గజ్వేల్ హైవే ప్రతిపాదనలు మీరు పంపండి అదే విధంగా మెదక్ నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ పంపండి పంపితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మా ఎంపీ రఘునందన్ రావు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తూ ఇచ్చిన హామీలను ముందు నిలబెట్టుకొని నూతన అభివృద్ధి పనులను ప్రారంభించాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బిజెపి మెదక్ జిల్లా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి, మోర్చా ల జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సతీష్, బెండ వీన, మండల అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

* బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల డిమాండ్



**జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బీఎస్పీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శాంతి యుత నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ గారికి పూల మాలలతో నాయకులు అందరూ ఘన నివాళ్లు అర్పించారు. తద్వారా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నాయకులు నిరసనకు దిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీఎస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష్యులు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్నటువంటి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హేళన చేసే విధంగా మాట్లాడడానికి తీవ్రంగా నిరసిస్తున్నామని దేశ ప్రజలందరి కీ క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఇంచార్జులు మోహన్, ప్రేమ్ జిల్లా లోని వివిధ నియోజిక వర్గాల ఇంచార్జిలు మరియు అధ్యక్ష్యులు శ్రీశైలం, పండరి, సుధీర్, వినయ్ కుమార్ కృష్ణ, నర్సింగ్ రావు, శ్రీనివాస్, ప్రశాంత్, నాయకులు జనార్ధన్, సంజీవ మహిళా నాయకురాలు అనిత మంతపురం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం( ప్రజాజ్యోతి ) :** ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని అంకం అమూల్య రవితేజ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 53 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అంకం అమూల్య రవితేజ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్చహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, అంకం సత్తయ్య, సంజీవరావు,సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అట్టర్ ఫ్లాప్

* సగం మందికి కూడా రూ.2 లక్షల మాఫీ కాలేదని విమర్శ
* రాష్ట్ర సర్కారు చిత్తశుద్ధితో రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్
* బిఆర్ఎస్ మండల యువ నాయకుడు షేక్ సోహెబ్



**జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రూ.2 లక్షల రుణమాఫీ బట్టర్ ఫ్లాపే నని ఝరాసంగం మండల యువ నాయకుడు షేక్ సోహిల్ విమర్శించారు. సోమవారం ఆయన ఝరాసంగం మండల కేంద్రంలో మీడి యాతో మాట్లాడారు. తమది రైతు సర్కారు అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి పాలన పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందని ఆరో పించారు. రైతు శ్రేయస్సు కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వం వ్యవహ రించడం లేదని స్పష్టమౌతోందని వెల్లడించారు. రైతు రుణమాఫీ చేశా మని గొప్పగా చెప్పుకుంటున్న హస్తం పార్టీ సర్కారు రైతు భరోసా విష యంలో స్పష్టత నివ్వాలని కోరారు. వానాకాలం పూర్తయి యాసంగి పంటలకు సమయం ఆసన్నమవుతున్న సందర్భంలో పెట్టుబడికి రైతులు అప్పులు చేసే పరిస్థితి ఉంటుందని, ఈ నేపథ్యంలో సర్కారు రైతుభరోసా కింద పెట్టుబడి సాయం ఇవ్వదం పైన దృష్టి సారించాలని సూచించారు. రైతు కూలీలు, మహిళలకు చేస్తానన్న సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 గ్యాస్ సబ్సిడీ ప్రతి మండలంలో ఇంటి గ్రేటెడ్ స్కూల్, విద్యార్థులకు రుణానికి సంబంధించిన గ్యారంటీ వంటి రకరకాల హామీల అమలకు సంబంధించిన అంశాలన్నీ పక్కనపెట్టి.. రాష్ట్ర సర్కారు కేవలం హైడ్రా పేరిట డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. ఇప్పటి కైనా రేవంత్ ప్రభుత్వం ప్రజల కోసం చిత్తశు ద్ధితో పని చేయాలని సూచించారు.

## మనుధర్మంపై యుద్ధం ప్రకటించిన పెరియర్



డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**రాయపోల్ డిసెంబరు 24 ప్రజా జ్యోతి :** పెద వర్గాల జివితాల బాగుకొసం మనుధర్మం పై యుద్ధం ప్రకటించిన పెరియర్ రామస్వామి 51 వర్ధంతిని మండల కేంద్రమైన గజ్వేల్ లో మంగళవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి మాట్లాడుతూ పెరియార్ రామస్వామి నీతి నిజయితీ, సేవాభావం గల వ్యక్తి, బడుగుబలహీన వర్గాల కోసం పాటుపడిన మహానుభావుడు పెరియర్ రామస్వామి అని అన్నారు. మనువాదం పై యుద్ధం ప్రకటించి బడుగుల జివితాల కొసం జివితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి రామస్వామి అన్నారు. బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘుసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు సినియర్ దళిత నాయకులు జాలిగామ బాలనర్సయ్య,స్వామి,మంజీర దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చెయ్యాలి అని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



**దుబ్బాక ప్రజా జ్యోతి** నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక కు రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కి వినతి పత్రం దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం దుబ్బాక కేంద్రంగా ఫారెస్ట్ రేంజ్, ఐసిడియస్, వ్యవసాయ శాఖ డివిజన్ వంటి పలు నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు ఉన్నాయి అని తెలిపారు దుబ్బాక నియోజకవర్గ పరిధితో దుబ్బాక, అక్బర్ పేట - భూంపల్లి, మిరుదొడ్డి, తొగుట,దౌల్తాబాద్, రాయపోల్ ఆరు మండలాలతో 92 రెవెన్యూ గ్రామాలతో రెండు లక్షల పైగా జనాభా కలిగి ఉన్నది కావున రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని అర్హతలు ఉన్న దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి నివేదిక తెప్పించుకుంటానని అన్నారు అని తెలిపారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేటలో రామ, శివలిఖిత యజ్ఞం

* శాశ్వమైంది భగన్నామం ఒకటే ప్రతి ఒక్కరూ లిఖించండి
* భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**రాయపోల్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి** శృంగేరి పీఠం వారు తలపెట్టిన నామామృతంకోట్లాది లిఖిత మహాయజ్ఞం దేశమంతా జరుగుతున్నది. మంగళవారం సిద్దిపేట పట్టణం లోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారి ఆధ్వర్యంలో వందలాది భక్తులు పాల్గొని 108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్బంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి నిర్వీరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి ఈ అవకాశం ఇచ్చిందన్నారు. శాశ్వతమైనది భగన్నామం ఒకటే అన్నారు. గ్రామ, గ్రామాన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రామకోటి సంస్థ నుండి కోట్లాది లిఖిత సంఖ్యను శృంగేరి పీఠానికి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా భక్తులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుతు జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమం శ్రీరామకోటి భక్త బృందం ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ ప్రతినిధులు శ్రీనివాసాచారి, చంద్రమౌళి, అర్చకులు వెంకటరమణచార్యులు పాల్గొన్నారు.

## ప్రజల నీటి కష్టాలు తీర్చండి



**జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐ డి ఎస్ ఎం టి కాలనీ లో ప్రజలు మంచి నీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఐడిఎస్ ఎంటి కాలనీలో గత 15 సంవత్సరాల క్రితం అధికారులు బోర్ వేసి వదిలేశారు. ఆ బోర్ కాస్త నిరూపయోగంగా ఉండటంతో కాలనీ వాసులు నాలుగు నెలల క్రితం నిరూప యోగంగా వున్న పాత బోర్ లో రిబోర్ వేసి కాలనీ ప్రజల నీటి కొరతను తీర్చమని గతం లో కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. కాలనీ ప్రజల కోరిక మేరకు మున్సిపల్ కమిషనర్ మంగళ వారం ఐడి ఎస్ ఎంటి కాలనీలో రిబోర్ వేయించారు. అందులో పుష్కళంగా నీరు ఉండటంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. పాత బోర్ లో రిబోర్ వేయించిన మున్సిపల్ కమిషనర్ కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. రి బోర్ లో మోటర్ బిగించి కాలనీ ప్రజల నీటి కష్టాలు తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎం డి.జబార్, అంజయ్య, సత్యమ్మ, స్వార్పరాజ్, అబ్దుల్ రజాక్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అమిత్ షా దేశ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్


**సిద్దిపేట ప్రజాజ్యోతి :** బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ అధ్యక్షతన మంగళవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఈనెల 17వ తారీఖున పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాత తత్వం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రపంచంలోని అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించినటువంటి అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, దేశద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా నూ దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో దీన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా ఇంచార్జ్ డేగల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ పులి నిరాజా,జిల్లా కార్యదర్శి కొండనుల నరేష్ ఇన్చార్జిలు పంగా బాబు, అసెంబ్లీ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, రమణాకర్, వేల్పుల రాజు, పోతారం రాజు, కథా మహేష్, లింగం, కిరణ్, గజ్జల తిరుపతి, మైల తిరుపతి, శ్రీనివాస్, చంద్రం, నరేష్ అంజి తిరుపతి శంకర్, నాగరాజు,ఫ్ బద్దిరాజు, దబ్బెర యాదగిరి, అనిల్ ముదిరాజ్, రాఘు ముదిరాజ్, యశ్వంత్ ముదిరాజ్, రాజు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**ప్రజా జ్యోతి, అక్బరుపేట/భూంపల్లి:** అక్బరుపేట భూంపల్లి మండలంలోని జంగపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ, రైతులు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్తార్, గోపాల మిత్రులు పరశురాములు, లక్ష్మణ్,వీఏ బాబూమియన్,ఓఎస్ ప్రవీణ్,గ్రామ మాజీ సర్పంచ్ కంచం యాదగిరి,పాడి రైతులు పాల్గొన్నారు.



## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో రామ, శివ లిఖిత యజ్ఞం



**సిద్దిపేట ప్రజాజ్యోతి** మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో వందలాది భక్తులు పాల్గొని 108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్బంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి నిర్వీరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి ఈ అవకాశం ఇచ్చిందన్నారు. శాశ్వతమైనది భగన్నామం ఒకటే అన్నారు. గ్రామ, గ్రామాన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రామకోటి సంస్థ నుండి కోట్లాది లిఖిత సంఖ్యను శృంగేరి పీఠానికి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా భక్తులు జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శ్రీరామకోటి భక్త బృందం, ఆలయ ప్రతినిధులు శ్రీనివాసాచారి, చంద్రమౌళి, అర్చకులు వెంకటరమణచార్యులు పాల్గొన్నారు.


## గౌడ జన హక్కుల పోరాట సమితి

**కొమురవెల్లి,డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి)** మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమట్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కర్ణంపల్లి ఎల్లమ్మ టెంపుల్ వద్ద జిల్లా సభలు నిర్వహించారు వివిధ మండలాలలో మండల కమిటీ వేయడం జరిగింది గజ్వేల్ మండల అధ్యక్షునిగా భరత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా రాజా గౌడ్ మిరు దొడ్డి మండల అధ్యక్షుడిగా భూపతి గౌడ్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలపై ప్రతినిత్యం పోరాడాలని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సేఫ్టీ మొగ్గలు ఇస్తానని ఇవ్వలేదు అలాగే చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషన్ 10 లక్షలు చేయమని మేము డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు రావుల సిద్ధం గౌడ్ జాతీయ సెక్రటరీ జనరల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నరసింహులు గౌడ్ కోశాధికారి బాలేశం గౌడ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ భూపతి గౌడ్ రవీందర్ గౌడ్ కిషన్ గౌడ్ రాజు గౌడ్ నర్సింలు గౌడ్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖ గౌడ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మహిళా సంఘం నాగమణి గౌడ్ గీత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ ఉండేలా విద్యా హక్కుచట్టంను సవరించాలి

*పి.ఎస్.టి.యు రాష్ట్ర కోశాధికారి పానుగంటి నర్సింహా చారి



**చిన్నకోడూర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** నో డిటెన్షన్ విధా నాన్ని రద్దు చేసిన విధంగా,సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమికపాఠశాలలో తరగతిఒకటీచర్. నునియమించేలా వి ద్యాహక్కు చ ట్టంలోసవరణలు తీసుకు రావాలని పి.ఎస్.టి.యు రాష్ట్ర కోశాధికారి పానుగంటి నర్సిం హచారి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వాన్ని కోరుతున్నాము. ప్రస్తుతం విద్యా హక్కు చట్టం ప్రకారం 60సంఖ్య .వరకు ఇద్ద రు,90వరకు ముగ్గురు, 120వరకు న లుగురు.150సంఖ్యదాటితే5గురు.ఉపాధ్యాయులుఉండి,ఒకప్రధానోపాధ్యాయుడు ఉం డాలనే నిబంధన ఉన్నది. ఈ నిబంధనలు సవరిస్తూ సంఖ్యతో సంబంధంలేకుండా తరగతి ఒకఉపాధ్యాయుడుఉండి,ప్రతిప్రాథమికపాఠశాలకు.పి.ఎస్.హెచ్.ఎం పోస్టుఉండేలావిద్యాహక్కుచట్టంలోమార్పులుతీసుకురావాలని కోరుతున్నామన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

### - పరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
పార్లమెంట్ సాక్షిగా లోక్ సభలో మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమాన పరిచేవిధంగా మాట్లాడారని.. ఇది బీజేపీ అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని పరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాజ్యాంగం



పట్ల బీజేపీ పార్టీ ధోరణి బయట పడిందని రాజ్యాంగాన్ని మార్చే యోచనలో బిజెపి ఉందని మండిపడ్డారు. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు... లేకుంటే ఇంకా ఉదృతంగా నిరసన కార్యక్రమాలు చేడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడానికి కలెక్టర్ ఆఫీస్ కి ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏర్రగడ్డపల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మార్కెట్ వైస్ చైర్మన్ అయుబ్, మండల అద్యక్షులు అశోక్ కుమార్, సీనియర్ నాయకులు రామ కృష్ణ, మాజీ ఎంపిపి సత్యనారాయణ, అన్నెం ఆంజనేయులు, టౌర్యా నాయక్, వెంకట్ రాములు, ఆనంద్, గోపాల్, రామ కృష్ణ రెడ్డి, శ్రీను, ఏజాస్, నాగవర్ధన్, నసీరుద్దీన్, మాణిక్యం, మల్లేష్, సుల్తాన్, బద్రి, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి తీరును తప్పుబట్టిన పల్లె ప్రజలు

**-రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షా దేశానికీ క్షమాపణ చెప్పాలి**
**-మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు యువకుల డిమాండ్**

**తాండూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:-**
తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంతో పాటు పలు గ్రామాల ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రాలు సమర్పించారు. తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర





హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అన్ని గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజ్యాంగం కల్పించిన హక్కును అనుభవిస్తున్న కేంద్ర హెూం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి భారత దేశ ప్రజలకు క్షేమపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గని కార్మిక సొసైటీ చైర్మన్ పండరి, డైరెక్టర్లు వడ్ల మల్లేశం,బోయిని నర్సుసిలు,ప్యాలమద్ది మౌలాన, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ మజీద్,కొల్లి ఎల్లప్ప,మైనోదీన్, మేడికొండ వెంకటయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిండర్ లా ప్లే స్కూల్ లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఉమ్మెంతాల్ గ్రామంలో కిండర్ లా ప్లే స్కూల్ లో కరస్పాండెంట్ బాబా అర్చన ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా





జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాబా అర్చన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి మంచి నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకోవాలని అలాగే ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం చిన్నారులు క్రిస్మస్ సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఉమ్మెంతాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు, ఇతర చిన్నారులకు శాంట మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు
- అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి - కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేత
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

**పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. వికారాబాద్ పట్టణము లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే అంబేద్కర్ ను ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమం





కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. కలెక్టర్ కు వినతిపత్రం అందించి దేశవ్యాప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నామని అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పర్సన్ మంజుల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, వైస్ చైర్మన్ అయుబ్, మండల అధ్యక్షులు అశోక్ కుమార్, సురేందర్ ముదిరాజ్, అన్నెం ఆంజనేయులు, చిన్న నరసింహులు, సర్వర్, అక్బర్, కూడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రం పల్లి లో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలు ముగింపు

**మోమిన్ పేట్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
మోమిన్ పేట్ మండల్ పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని



పురస్కరించుకొని మంగళవారం గ్రామాలలో ప్రజలు నాయకులు దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించి ముగించారు ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు దైవభక్తి అలవర్చుకోవాలని గ్రామస్తులు కోరారు ప్రతినిత్యం దేవాలయం కు వెళ్లి పూజలు చేయాలని అన్నారు శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలను 21 నుండి మొదలుకొని 24 వరకు నిర్వహించారు 21వ తేదీ శనివారం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి సేవ 22 ఆదివారం అభిషేకం ధ్వజారోహణ పుణ్యా వచనం అనంతరం స్వామివారి కళ్యాణం అగ్నిగుండం ప్రవేశం స్వామి వారి ఊరేగింపు సాయంత్రం నాలుగు గంటలకు ఒగ్గు కథ వీరభద్ర స్వామి భాగవతం 23 ఆధ్యాత్మిక ప్రవచనం గండ జ్యోతులు వెలిగించుట బండ్లతో ఊరేగింపు చేయుట 24 మల్లన్న నాగవెల్లి ఎల్లమ్మ బోనాలు తదితర కార్యక్రమాలను అంగారంగా వైభోగంగా గ్రామ ప్రజలు నిర్వహించారు గ్రామాల నుంచి భజన భక్తులు శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారి నామ స్మరణతో గ్రామంలో మారుమోగింది మంగళ వాయిద్యాలతో అంగారంగా వైభవంగా స్వామివారి ఉత్సవాలను గ్రామ ప్రజలు జరుపుకోవడం జరిగిందన్నారు ఈ ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించి మొక్కులను తీర్చుకోవడం జరిగిందని వారు తెలిపారు
ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డివెల్చల్ విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్ విష్ణు బోగురాల వెంకట్రెడ్డి మాజీ సర్పంచి కేదాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచి శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వెన్నెల గద్దర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచనల్లి శ్రీనివాస్

**పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను మంగళవారం హైదరాబాదు లోని తెలంగాణ సాంస్కృతిక కార్యాలయం లో అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసిన సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ అడుగుజాడల్లో కళాకారులు నడవాలని మహనీయుల ఆశయ సాధన



కోసం కుల, మత ప్రాంతాలకు అతీతంగా కళాకారులు తమ యొక్క గొంతును వినిపించాలని బలహీన వర్గాల పక్షాన నిలబడాలని, మహనీయులు అలాగే గద్దర్ కలలుగన్న సమ సమాజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల తెలియజేశారు.

## విద్యుత్ కాంతులతో ముస్తాబైన మియాపూర్ కల్వరి టెంపుల్

### క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి: డాక్టర్ సతీష్ కుమార్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న డాక్టర్ సతీష్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు





జరుగుతాయని అదేవిధంగా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, దేశ విదేశాల నుండి లక్షల్లో ప్రజలు కల్వరి టెంపుల్ సందర్శిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కల్వరి టెంపుల్ కు వచ్చిన భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని కల్వరి టెంపుల్ వచ్చిన భక్తులకు ఏ లోటు లేకుండా చూస్తామని సకల సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. యేసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పర్వదినంగా క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకుంటా అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను చాలా గ్రాండ్ గా జరుపుతారు.అయితే క్రిస్మస్ పండుగ సందర్భంగా మనం తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని తీసుకురావాలని చెబుతారు.అందుకే క్రిస్మస్ పండుగ సందర్భంగా చాలామంది శాంతా క్లాస్ వేషధారణలో ఎవరికి తెలియకుండా సహాయం చేస్తూ ఉంటారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా దానధర్మాలు చేస్తే జీవితం చాలా సుఖ సంతోషాలతో ఉంటుందని క్రైస్తవులు నమ్ముతారు.అందుకే క్రీస్తు పుట్టిన రోజున నిస్వార్థంగా దేవునికి సేవ చేసే క్రమంలో, పేద ప్రజలకు దానధర్మాలు చేసి క్రీస్తు ఆశీస్సులు పొందాలని చాలామంది క్రిస్మస్ సందర్భంగా దానధర్మాలకు పెద్దపీట వేస్తారు.వివిధ రకాల బహుమతులు ఇస్తూ పేదల ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయిస్తారు.దానం చేయడం చాలా గొప్ప కార్యం.దాన ధర్మాలు వల్ల మనం చేసిన పాపాలు తొలగిపోయి,దానం చేసిన తాలూకు పుణ్యం మనకు వస్తుందని చాలామంది ప్రగాఢంగా విశ్వసిస్తారు.పవిత్రమైన క్రిస్మస్ రోజున పేదలకు,చిన్నారులకు శక్తి మేరకు బట్టలు, డబ్బులు, వస్తువులు దానం చేయాలని చెబుతారు.ఇలా చేయడం వల్ల ఏసుక్రీస్తు అనుగ్రహం లభిస్తుందని,తమ జీవితం పైన కూడా ఏసుక్రీస్తు వరాల జల్లు కురిపిస్తాడని ప్రగాఢంగా విశ్వసిస్తారు.ఇక శాంతా క్లాస్ వేషధారణలో రహస్యంగా చిన్నారులకు,రోడ్లపై జీవిస్తున్న ఎవరూ లేని అనాథలకు, ఫుట్ పాత్ లపై జీవించే వారికి, రాత్రి వేళలో నిద్రిస్తున్న పేద పిల్లలకు బహుమతులు అందజేస్తారు.ఇలా ఎవరికి తెలియకుండా రహస్యంగా దానం చేయడం వల్ల మనిషికి ఆనందం కలగడం మాత్రమే కాకుండా, ప్రతిఫలాపేక్ష లేని దానం చేయడం వల్ల వారికి చాలా పుణ్యం లభిస్తుంది.ఏసుక్రీస్తు తన బోధనలలో ప్రతి ఒక్కరు ప్రేమ,సద్భావన, క్షమాపణ, శాంతి ఉండాలని,రహస్య దానాలను ఇచ్చే గుణం ఉండాలని సూచించారు.తాము సంపాదించిన దానిలో కొంత భాగమైనా పేదలకు పంచాలని,దాని వల్ల కలిగే ఆనందం వెలకట్టలేనిదని ఏసుక్రీస్తు తన బోధనలలో చెప్పారు.అందుకే చాలామంది క్రీస్తు బోధనల మేరకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా దానధర్మాలు చేస్తూ ఉంటారు.క్రీస్తు దయ తమపై ఉండాలని కోరుకుంటారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**మేడ్చల్ ప్రజాజ్యోతి డిసెంబర్ 24:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా



ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారు తెలిపారు...ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన మనిశేకర్ గౌడ్ కి 26,000/- మరియు విజయగీతంజలి కి 60,000/- మరియు బి. పద్మా కి 60,000/- చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, కె శంకర్, ప్రభాకర్ రెడ్డి, జహంగీర్, సురేందర్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, లబ్దిదారులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు, ప్రజా ప్రయోజనార్థం వినియోగించిన స్థలంలో హౌసింగ్ బోర్డ్ బోర్డులు పెట్టడం దారుణం

**అభివృద్ధి పనులకు ఆటంకాలు తలపెడితే సహించేది లేదు**
**హౌసింగ్ బోర్డ్ అధికారులు పెట్టిన బోర్డులను వెంటనే తీసివేయాలి**
**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**
ప్రభుత్వ పాఠశాలకు, ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కెపిహెచ్బి కాలని రమ్య గ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ భూములలో ప్రజా ప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్య సంస్థలు, పార్కు ఏర్పాటుకు కేటాయించాలి. అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాల కొరకు స్థలాన్ని సేకరించి పాఠశాల పనులు జరుగుతుంటే హెూసింగ్ బోర్డ్ అధికారులు ఆ స్థలంలో ఎలా హౌసింగ్ బోర్డులు పెట్టతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలి తప్ప అభివృద్ధికి ఆటంకాలు జరిగేలా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రజా ప్రయోజనార్థం భాగంగానే గత ప్రభుత్వం స్థలాన్ని కేటాయెంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని లేనిచో హౌసింగ్ బోర్డ్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మిరాజు, లతా, రాము, వెంకట్ రెడ్డి , తులసి రెడ్డి ,కచ్చిన్, తదితరులు పాల్గొన్నారు.



# వైశ్య లైమ్‌లైట్ అవార్డుల ప్రధానం

### మహిళలు గొప్ప నాయకులు : శివ కుమార్ ఎమ్మడి, వైశ్య లైమ్‌లైట్ అవార్డుల ప్రారంభకర్త

**శేరిలింగంపల్లి,డిసెంబర్24(ప్రజాజ్యోతి):**
మహిళల కోసం వైశ్య లైమ్‌లైట్ అవార్డులు 2024 సోమవారం రాత్రి హెచ్ఐసిసి లో ప్రదానం చేశారు. వైశ్య కమ్యూనిటీకి చెందిన




కొంతమంది మహిళా సాధకులు వారి వృత్తిపరమైన నైపుణ్యం కోసం ఎంపిక చేయబడ్డారు మరియు 500 మందికి పైగా ప్రేక్షకుల సమక్షంలో వారిని సముచితంగా సత్కరించారు.సీనియర్ న్యాయవాది అనురాధ వొబ్బిలిశెట్టి,దుబాయ్‌లోని లీగల్ కన్సల్టెంట్ మరియు ఆర్య వైశ్య నుండి ప్రథమ మహిళ పైలట్ మధు కృష్ణ అరుణా సుబ్బారావు, మెలోడీ మేకర్,సునైనా బాదం,కామెడియన్ ఆఫ్ ది ఇయర్,దీప్తి మట్టా,ప్రొడక్షన్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ ఈ అవార్డులను అందుకున్న వారిలో కొందరు ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన అనురాధ దుబాయ్‌కి వెళ్లి న్యాయవాద వృత్తిని నిర్వహిస్తోంది, మరణశిక్ష నుండి జీవిత ఖైదుకు తగ్గించడం ద్వారా 14 మంది భారతీయుల ప్రాణాలను కాపాడింది. ఆమె దుబాయ్‌లో చాలా మంది అమాయక నిందితులకు సహాయం చేసింది.ఇతర అవార్డు గ్రహీతలలో డాక్టర్ శిరీషా బైసాని,తయారీదారు ఆఫ్ ది ఇయర్‌బీ నాగరుచిక కిరణ్, స్టార్టప్ ఆఫ్ ది ఇయర్,శృతి కార్తీక్, ఎన్ ఆర్ ఐ దుబాయ్,యూఏఈ, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్,వాణి నాగేంద్ర, సింగర్ ఆఫ్ ది ఇయర్ చైతన్య జైని, బ్యూరోక్రాట్ ఆఫ్ ది



ఇయర్ పద్మజా రాణి కె,సంవత్సరపు ప్రభుత్వ అధికారి సుస్మిత వుప్పా,ఎన్ ఆర్ ఐ. ఆస్ట్రేలియా సంగీత కళాకారిణి,మీరా రమేష్, విద్యావేత్త ఆఫ్ ది ఇయర్,తిరుచ్చి,తమిళనాడు,అశ్విని శ్రీకాంత్, చెఫ్ ఆఫ్ ది ఇయర్, బెంగళూరు,రజనీ శకుంతల, సంవత్సరపు రచయిత్రి,సౌజన్య ఎం.వి, ఇన్స్పిరేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ మరియు రాఘవ రత్న, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్, గాయని మంగ్లీ, టిజీ వెంకటేష్, మాజీ ఎంపీ నైనా జైస్వాల్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, కలువ సుజాత తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్,గణేష్ బిగాల, మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్,ఉప్పల శ్రీనివాస్, మాజీ చైర్మన్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్,అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిబీ డాక్టర్ టి.ఏ శరవణ,ఎమ్మెల్సీ కర్ణాటక మున్నగు అతిథులు పాల్గొని అవార్డులను అందజేశారు.
మహిళలు గొప్ప నాయకులు.మల్టీ టాస్కింగ్, బహువిధి వారికి సహజంగానే వస్తుంది. వారు సంక్షోభాలను చక్కగా ఎదుర్కొంటారు.వైశ్య స్త్రీలు ఎవరి కంటే తక్కువ కాదు.వారు సూపర్ అచీవర్లు దురదృష్టవశాత్తు, వారికి గుర్తింపు,ప్రోత్సాహం పొందడానికి ఫోరమ్ లేదు.వైశ్య సమాజంలోని మహిళలను గుర్తించి ప్రోత్సహించేందుకు వైశ్య లైమ్‌లైట్ ప్రోగ్రామ్ చేస్తుందని వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు శివ కుమార్ ఎమ్మడి అన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్24,ప్రజాజ్యోతి :** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏంజెల్, శాంటాక్లాజ్ వేషధారణలో క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :** స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది ఏసుక్రీస్తు జననాన్ని




స్మరించుకునే పండగని, ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ మంది ప్రజలు ఈ పండగను మతపరంగా జరుపుకుంటారని ,మిగతా వారు సాంస్కృతికంగా ఈ పండుగను జరుపుకుంటారని, జీసస్ అంటే శాంతి, సహనానికి ప్రతీకని, ప్రతి ఒక్కరూ శాంతి, సహనం అలవర్చుకుంటే వ్యక్తిగత అభివృద్ధి తో పాటు సామాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు, క్రిస్మస్ ట్రీ, విద్యార్థుల ఏసు క్రీస్తు,శాంతా క్లాస్ వేషధారణ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

**చొప్పదండి, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి):** గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చొప్పదండిలో 40 కుటుంబాలకు నిత్యాసర సరుకులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ సీఈవో దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్



చేసుకున్న కుటుంబాలకు పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎం సి ఓ రాజశేఖర్, కైలాసపతి, వెంకటేశం, ఆంజనేయులు, సాయి కృష్ణ, రాజేశం, రమణ, లింగమూర్తి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ డిసెంబర్ 30

**చొప్పదండి ,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ డిసెంబర్ 30 అని కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు చొప్పదండి ఎక్సలెంట్ హై స్కూల్ లోని అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## భారత్ బ్రాండ్ విక్రయ వాహనాలను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,** పేదలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఆహార ఉత్పత్తులు విక్రయాలు జరపాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "భారత్ బ్రాండ్" విక్రయవాహనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారత్ బ్రాండ్ అనేది మధ్యతరగతి ప్రజలకు ఆహార ధాన్యాలతో సహా అవసరమైన వస్తువులను సబ్సిడీ ధరలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల బ్రాండెడ్ ఉత్పత్తుల రిటైల్ ధరలు అదుపులో ఉంటాయన్నారు. సహకార సంఘాల ద్వారా ఉత్పత్తులను తక్కువ ధరలకు ధరలకు విక్రయిస్తారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.



# మానకొండూర్ పీఎస్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 24,ప్రజాజ్యోతి,** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి తో కలిసి కరీంనగర్ పోలీస్ కమీషనర్






అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు.పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు.రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్,రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్ల మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి..

### విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి..
### కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరవించాలి..
### కేజీబీవీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్..

**చిగురుమామిడి డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)** కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను,నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎలాంటి రాజీ పడొద్దని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలో కేజీబీవీ





పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.కేజీబీవి ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై నేరుగా మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు.పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా విధుల్లో ఉన్న వారు అన్ని తరగతులు జరిగేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఇప్పటికే పూర్తైన పాఠాలను చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల పరీక్షలు సమీపిస్తుండటం,ఇంకా సిలబస్ పూర్తి కాకపోవడం దృష్ట్యా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలన మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తక్షణమే సమ్మె విరమించి విధుల్లోకి హాజరుకావాలని కేజీబీవీ సమ్మె చేస్తున్న రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థినులతో ముచ్చటించారు.ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత అందుతున్న ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం అందుతుందని మెనూ ప్రకారం కూరలు,ఇతర ఆహార పదార్థాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు.పాఠశాల వంటగదిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్నం వండిన వంటలు అన్నం కూరలను,అక్కడే ఉన్న కూరగాయలను పరిశీలించారు.వంటకు ఉపయోగించే వస్తువులు నాణ్యతలో రాజీ ఉండకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న అరటి పండ్లను,కేజీబీవీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు.స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో మునగ,జామ,నిమ్మ ,కరివేపాకు తదితర ఉపయోగపడే మొక్కలు నాటాలని సూచించారు.ప్రహరీ గోడ వద్ద ఉన్న పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,వివిధ శాఖలఅధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా నగరంలో కాంగ్రెస్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 24,ప్రజాజ్యోతి,** కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా అమిత్ షాకు వ్యతిరేకంగా మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు సమ్మాన్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు,బాబా సాహెబ్ అంబేద్కర్ పై రాజ్యాంగం పట్ల ప్రమాదకరంగా, అమర్యాదగా వ్యాఖ్యలు



చేసిన అమిత్ షా ను కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు,ఈ సమ్మాన్ మార్చ్ ర్యాలీలో డిసిసి అధ్యక్షులు,మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి




సత్యం,కరీంనగర్ సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు,డివిజన్ ఇంచార్జ్ లు,మండల అధ్యక్షులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా కాంగ్రెస్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాతవాహనలోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ యు, విసి కి వినతి

### జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,** శాతవాహన విశ్వవిద్యాలయం లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా బీసీ యువజన సంఘాల అధ్యక్షు లు



నర్సి%శీ%గోజు శ్రీనివాస్ ఎస్ యు, వీసీని కలసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయంలో, ఒక ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలను త్వరగాతిను పూర్తి చేయాలని కోరమన్నారు . నూతన కోర్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సుగా మార్చాలని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్, పై ప్రత్యేక శిక్షణ అందించాలని కోరడం జరిగిందన్నారు. శాతవాహనలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ యు కు ఒక ఇంజనీరింగ్ కళాశాల,మంజూరు చేశారని అన్నారు . త్వరలోనే నూతన కోర్సులను కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యాం,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమామహేశ్వర్,బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**చొప్పదండి, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని గీతా విద్యాలయం పాఠశాల లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీ మాత, శాంత క్లాస్ వేష



ధారణ లో వచ్చి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ లింగా రావు కేక్ కట్ చేసి క్రిస్మస్ విశిష్టత గురించి తెలియ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**చొప్పదండి, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ గురించి వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జి. ముకుంద రెడ్డి( సి పి ఎం), యు. శ్రీనివాస్(సి ఐ టి యు) పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రిస్మస్ ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు, ఇన్చార్జ్ మేడి శెంబయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ వార్షికోత్సవం

**చొప్పదండి ,డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి దుర్గామాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గుడి నిర్మాణానికి సహకరించిన దాతలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, అన్ని కుల సంఘాలు అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని కమిటీ కోరింది.



## సెయింట్ జార్జ్ విద్యాసంస్థలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 24,ప్రజాజ్యోతి:** కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సిబిఎస్ఈ),రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి లో గల సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ ల(సిబిఎస్ఈ)లో






సెమీ క్రిస్మస్ వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హాజరై అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అధ్యాపక బృందంతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏసుక్రీస్తు యొక్క జన్మ వృత్తాంతాన్ని వారు చూపిన దయ జాలి ప్రేమలను నాటక ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలు,నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యయక బృందం తదితరులు పాల్గొన్నారు,

## అనారోగ్యంతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 24,ప్రజాజ్యోతి,** కరీంనగర్ కమీషనరేట్ లోని రామడుగు పోలీసుస్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు.రాజిరెడ్డి 1995 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా భర్తీ అయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.రామడుగు ఎస్సై శేఖర్,ఆర్ ఎస్సై శ్రీకాంత్ కమీషనరేట్ వెల్ఫేర్ తరుపున అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహనికి నివాళులర్పించారు.



# మృతిని కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ

### గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం – వొడితల ప్రణవ్

**జమ్మికుంట, డిసెంబర్24,ప్రజాజ్యోతి:** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన గాడి అనిల్ ప్రమాదవశాత్తు మృతి చెందగా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ తమ ఖాతాదారుడైన మృతుడు అనిల్ తండ్రి రవీందర్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు అందజేశారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సేవలతోపాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగార ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5000 రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే



అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు,వినియోగదారుల సేవ కేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.

# సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

మొదటిపేజీ తరువాయి..

అండగా ఉంటామని సీఎం రేవతం÷– రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది' అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ




పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి షరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా.. దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని.. కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

# పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

మొదటిపేజీ తరువాయి..

సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జు÷–న్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్టు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్టాల్లోన్రే గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలను కుంటున్నాయని ఆరోపిపంచారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు.

# జనవరి 2 వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** జనవరి రెండు వరకు ఇందిర మ్మ ఇళ్ల సర్వే పూర్తి





చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను స్వయంగాజిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయం గా నమోదు చేశారు.తలమడుగు మండల గ్రామపంచాయితీ ప రిధిలో, డొర్లి గ్రామం , జైనథ్ మండలం నిరాల, సావపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల స ర్వే మొబైల్ యాప్ ద్వారా వి వరాలను నమోదు చేస్తున్న తీ రును మంగళవారం జిల్లా పా లనాధికారి రాజర్షి షా ఆకస్మి కంగా తనిఖీ చేసి పరి శీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిర మ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసు కున్న వారి సర్వే ఇంటింటి కి వె ళ్లి మొబైల్ యాప్ ద్వారా న మోదు చేస్తున్న వివరాలు సం బంధిత డాక్యుమెంట్లను సేక రించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం తలమడుగు గ్రామంలో, డొర్లి గ్రామం లో ముందుగా పర్యటించిసర్వే చేస్తున్న తీరును పరిశీలించా రు. అనంతరం జైనథ్ మండ లంలోని నిరాల, సావాపూరు గ్రామాలను సందర్శించి ఫొటో అప్ లోడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వేలో మూ డు ఫోటోలు తీసుకోవడం జరుగుతుందని, ఒకటి ఇంటి యజ మాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటి బయటసర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫొటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా కలెక్టర్ ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంది రమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో ఒక లక్ష 97 వేల దర ఖాస్తులు ప్రజాపాలన లో పెట్టు కోవడం జరిగిందనీ, ఇప్పటి వరకు 40 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.మి గితా 60 శాతం జనవరి 2 లో గా పూర్తి చేయాలనీ సంబంధి త ఎంపీడీవో లు, ప్రత్యేక అధి కారులు, కమిటి సభ్యులతో ఉ దయం టెలి కాన్ఫరెన్స్ నిర్వ హించి దిశా నిర్దేశం చేసి ఆదే శాలు ఇవ్వడం జరిగిందన్నా రు. ఈ సర్వేను జనవరి 2 వర కు పూర్తి చేయాలని సర్వే చేసే సర్వేయర్ లు ఎలాంటి పొర పాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకో వాలని, ఇందిరమ్మ కమిటి స భ్యులు తప్పకుండా ఈ సర్వే లో పాల్గొనాలని, సర్వేకు సం బంధించిన ప్రతి అవసరం ఉ న్న డాక్యుమెంట్లను ఇంటి స భ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. అలాగే మున్సిపాలి టీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీ డీవో లు,మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు, వి వరాలు, ఫొటో, తదితర సరి గా ఉందా లేదా చెక్ చేసిన త రువాత ప్రభుత్వానికి నివేది కలు పంపించడం జరుగుతుం దని, ప్రభుత్వం ఆదేశాల మేర కు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మం ది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందని, ఈ సర్వేకు మీరం దరూ సహకరించాలని అన్నా రు. ఇందిరమ్మ కమిటీ పంచా యతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నా రు. జైనథ్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించి ఇప్ప టి వరకు ఎన్ని నమోదు చేశా రని అడిగి తెలుసుకొని, రోజు కు 30 నమోదు చేసి నిర్దేశిత గ డువులోగా పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జా గ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని, మొబైల్ యాప్ లో నమోదు తీరును ప్ర త్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్ట రు అడుగగా, యాప్ చాలా స్లో గా ఉందని, ఫోటోలు సేవ్ అ వ్వడానికి చాలా సమయం ప డుతుందని సంబంధిత అధికా రులు తెలిపారు.

యాప్ లో స మస్యల పరిష్కారానికి స్టేట్ టె క్నికల్ అధికారి రత్నాకర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యల కు పరిష్కారం చూపారు. కలెక్ట ర్ వెంట తహసీల్దార్ లు రాజ్ మోహన్, శ్యామ్ సుందర్, ఎం పీడీవో లు, సర్వేయర్లు , పం చాయతీ కార్యదర్శులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు , తది తరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి పదవికి అ మిత్ షా రాజీనామా చేయాలి

## వెంటనే దేశప్రజలకు క్షమాపణ లు చెప్పాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా తక్షణ మే తన పదవికి రాజీనామా చేయాలని వెంటనే దేశ ప్రజల కు క్షమాపణలు చెప్పాలని తె లంగాణ కిసాన్





కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిండు పార్లమెంటు సాక్షిగా భా రతరత్న, రాజ్యాంగ రూపకర్త డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా టిపిసి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ అడ్డి బోజారెడ్డి , బోథ్ ని యోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేం దర్ తో కలిసి తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కాంగ్రె స్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బ యలుదేరి అమిత్ షా తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, వెంటనే కేంద్ర హెూమ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాల ని డిమాండ్ చేశారు. అనంత రం ఆర్డీవో వినోద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు, దళిత సంఘం నాయకులు భరత్ వాగ్మారే, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, యువజన జిల్లా అధ్యక్షు లు సాయి చరణ్ గౌడ్, ఆదిలా బాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూ పెల్లి శ్రీధర్ , ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రం గినేని శాంతన్ రావు, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్అ ల్లూరి అశోక్ రెడ్డి, బో థ్ అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసి డెంట్ మహమూద్ ఖాన్, మా వల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖ ర్, ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు కళ్లెం నారాయ ణరెడ్డి, నలిమెల నవీన్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, చారి,ఇర్ఫాన్ ఖాన్, కుదురుపాక సురేష్, గౌ తమ్, రంజిత్ రెడ్డి, కిరణ్ తది తరులు పాల్గొన్నారు.

# అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

మొదటిపేజీ తరువాయి..

మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాలరాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# హైకోర్టులో కేసీఆర్, హరీష్‌రావులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.

అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కూల్చివేతలు, అరెస్టులు తప్ప ఏంమున్నాయ్

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్న పరిణామాలపై మండిపడ్డారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నది అంటూ ప్రశ్నించారు. కూల్చివేతలు, ఎగవేతలు, కరెంటు కోతలు, చిన్నారుల చావులు, కోడెల అమ్మకాలు, అల్లర్లు, అబద్ధాలు, పగలు, ప్రతీకారాలు, దాడులు, దౌర్జన్యాలు, ధర్నాలు, దీక్షలు, ఢిల్లీ టూర్లు, అప్పులు, తప్పులు, డైవర్షన్లు, స్టంట్లు, బూతులు, లూటీలు, కేసులు, అరెస్టులు.. ఇవేనా? ఇంకేమైనా ఉంటే చెప్పండి అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# వీసా లేకున్నా మలేషియా టూర్

మొదటిపేజీ తరువాయి..

దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వఅద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు పక్రియ ప్రారంభించింది. చైనా పౌరులకు కూడా వీసా మినహాయింపునిచ్చింది మలేషియా పర్యాటక రంగానికి భారత ప్రయానికులు చాలా కీలకం.

# నవ్ సత్యాగ్రహ బైఠక్

మొదటిపేజీ తరువాయి..

ఆయన గుర్తు చేశారు. వంద ఏళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు. అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహంపై చర్చించనున్నారు. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి... రానున్న ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ.. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని.. అలాగే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాంటి వేళ.. పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు దీనిపై చర్చను ఏర్పాటు చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల దాడితోపాటు నిరసనలు సైతం చేపట్టారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967